నమస్తే తెలంగాణ
కరీంనగర్

వాతావరణం
గరిష్ఠం 32.9⁰
కనిష్ఠం 12.3⁰

శనివారం 6, జనవరి 2018 ntnews.com ntkarimnagar.com పేజీలు : 20

ప్రతి పల్లెనూ అభివృద్ధి చేస్తాం

- వీధివీధినా అంతర్గత రోడ్లు వేస్తాం
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- ఐలవానిపల్లెలో ₹2.70 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ 5
- నాణ్యత పాటించాలని సూచన



కరీంనగర్ రూరల్ : ఐలవానిపల్లిలో రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్



చొప్పదండి మండలం రేవెల్లి గ్రామంలోని మినీ ట్యాంక్ బండ్‌లో పూడిక తీస్తున్న ఎక్స్‌కవేటర్

మిషన్-4కు సిద్ధం!

- ఇప్పటికే 301కి పరిపాలనా అనుమతులు
- ₹76.55కోట్లు మంజూరు
- ఫిబ్రవరిలోనే పనులు షురూ
- మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో ముందుకు

ఉమ్మడి జిల్లా లక్ష్యం 643 చెరువులు

మిషన్ కాకతీయ నాలుగో విడత పనులకు చకచకా అనుమతులు లభిస్తున్నాయి. ఈ విడత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 643 చెరువుల పునరుద్ధరణ లక్ష్యం కాగా, ఇప్పటికే 301 చెరువులకు పరిపాలనా అనుమతులు లభించాయి. వీటికి ₹76.55కోట్లు అవసరమని అధికారులు అంచనా వేయగా, ఈ నిధులు కూడా మంజూరయ్యాయి. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో ముందుకెళ్తున్న జిల్లా అధికార యంత్రాంగం, ఫిబ్రవరిలో పనులు ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నది.

- కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

17లో


చలో.. ఖేలో!

- 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు క్రీడా మెరికలు
- జిల్లా నుంచి అత్యధికంగా 13 మంది ఎంపిక
- శిబిరంలో సత్తా చాటేందుకు కఠోర సాధన
- ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ
- ఎంపికైతే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు



.. మధ్యపేజీలో

పట్టణాల్లోనూ 'ప్రక్షాళన'



పల్లెలో విజయవంతంగా పూర్తయిన భూ రికార్డుల ప్రక్షాళనను పట్టణాల్లోనూ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేయనుండగా, ఇందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తమవుతున్నది.

- కార్పొరేషన్, నమస్తే తెలంగాణ

- త్వరలోనే భూ రికార్డుల శుద్ధి
- వెలుగులోకి రానున్న కబ్జాలు
- పరిష్కారం కానున్న వివాదాలు

5లో

చలో చలో జల విహారానికి..

- కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటింగ్
- ప్రారంభించనున్న మంత్రి ఈటల, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 15 నిమిషాల ప్రయాణానికి పెద్దలకు ₹50, పిల్లలకు ₹30
- త్వరలో 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ



.. మధ్యపేజీలో



తిమ్మాపూర్ : మంత్రుల పర్యటన కోసం ఎల్ఎండీ కాలనీలో కొనసాగుతున్న ఏర్పాట్లు

'భగీరథ' పరిశీలనకు తుమ్మల, ఈటల

- నేడు జిల్లాకు మంత్రుల రాక
- వారివెంటే స్మితాసబర్వాల్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎంపీలు
- వేగం పెంచాలని అధికారులకు ఇన్‌చార్జి కలెక్టర్ శరత్ ఆదేశం
- కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం
- పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలని హుకుం

3లో

శాంతిభద్రతలకు ప్రాధాన్యం

- జిల్లాలో 50 వేల సీసీ కెమెరాల ఏర్పాటు లక్ష్యం
- 'నేను సైతం'లో ప్రజలు భాగస్వాములవ్వాలి
- సీపీ కమలాసన్‌రెడ్డి

గంగాధర: కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సీపీ కమలాసన్‌రెడ్డి వెల్లడించారు. మండల కేంద్రంలో 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై మండల ప్రజలకు ఎస్‌ఐ స్వరూప్‌రాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ 'నేను సైతం' కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో 50 వేల కెమెరాల ఏర్పాటు లక్ష్యం కాగా ఈ యేడాది 10 వేల కెమెరాలు ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకోనున్న కరీంనగర్‌లో ఐటీ, ఇంజినీరింగ్ రంగాల్లో విద్య, ఉద్యోగవకాశాలు మెరుగుపడనున్న నేపథ్యంలో నేరాలు, ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం 'నేను సైతం' ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. రామడుగు మండలంలో ఓ ఉద్యోగి తన నెల వేతనం నేను సైతం ప్రాజెక్టుకు విరాళం ఇవ్వగా, ఓ వికలాంగుడు రూ. 3 వేలు అందజేసినట్లు తెలిపారు. పోలీసులు ప్రవేశపెట్టిన హ్యాక్ ఐ యాప్‌ను విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండలంలో 10 వేల కెమెరాలు ఏర్పాటు చేసి సంపూర్ణ నిఘానేత్రాల మండలంగా తీర్చిదిద్దాలన్న ఎస్‌ఐ ఆశయానికి మండల ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. గంగాధరలో విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగవకాశాల కోసం కెరీర్ కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు సీపీ వెల్లడించారు. ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని సూచించారు. అంతకుముందు సీపీ, ఏసీపీ, ఎస్‌ఐ విద్యార్థులతో కలిసి 'నేను సైతం' అవగాహన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ఏసీపీ ఉషారాణి, చొప్పదండి సీఐ రమేశ్, ఎస్‌ఐ స్వరూప్‌రాజ్, గంగాధర సర్పంచ్ వైద రామానుజం, ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మడ్లపల్లి రమేశ్, ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



గంగాధర: సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం అందజేస్తున్న గంగాధర సర్పంచ్, తదితరులు

విరాళాల అందజేత

సీసీ కెమెరాల ఏర్పాటుకు గంగాధర సర్పంచ్ వైద రామానుజం రూ 1.70 లక్షలు, గర్షకుర్తి గ్రామస్తులు రూ 1.15 లక్షలు, ఉప్పరమల్యాల గ్రామస్తులు రూ. 60 వేలు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎండీ నజీర్‌హుస్సెన్ రూ. 20 వేల చెక్కులు సీపీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సముద్రాల అజయ్, బాషుమియా తదితరులు పాల్గొన్నారు.

హ్యాక్ ఐ యాప్ ద్వారా సత్వర సేవలు

కరీంనగర్ క్రైం: హ్యాక్ ఐ యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్‌తో ఒక్క మీట నొక్కితే సత్వరం పోలీసుల సేవలు అందుబాటులో ఉంటాయని సీపీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. కమిషనరేట్ కేంద్రంలో శుక్రవారం పీజీ, డిగ్రీ, ఇంజినీరింగ్, వైద్య, వృత్తి విద్య, జూనియర్ కళాశాలల యజమానులు, ప్రిన్సిపాళ్లకు 'హ్యాక్ ఐ' సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు సంబంధించి ఏదైనా సమస్య గుర్తించినట్లయితే హ్యాక్ ఐ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రైవేట్ వాహనాల్లో మహిళలు ప్రయాణం చేస్తున్నప్పుడు ఏదైనా హాని కలిగే అనుమానం ఉన్నట్లయితే సదరు వాహనం నంబర్ టైప్ చేసి ఎటు నుంచి ఎటు వెళ్తున్నారో తెలిపినట్లయితే కుటుంబంలో ఐదుగురి సభ్యులతో పాటు సంబంధిత పోలీస్ అధికారులకు గూగుల్ మ్యాప్ ద్వారా ఆలారం శబ్దంతో సమాచారం అందుతుందన్నారు. కమిషనరేట్‌లో ఈ యాప్‌ను 32 మంది డౌన్‌లోడ్ చేసుకున్నారనీ, ఈ యాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

కమిషనరేట్‌లోని వివిధ విద్యాసంస్థల యజమానులు పది రోజుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీపీ సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించే విద్యా సంస్థలపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ వెంకటరమణ, ఐటీ కోర్‌టీం ఇన్‌చార్జి ఖురేషీ, విద్యాసంస్థల యజమానులు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

మానకొండూర్ రూరల్: మండలంలోని వన్నారం గ్రామ శివారులో శుక్రవారం పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. వన్నారం గ్రామ శివారులో పేకాడుతున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లి దాడి చేసినట్లు తెలిపారు. పేకాడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.3 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ముగ్గురి పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పెద్దపల్లి రూరల్: పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం బంధంపల్లి ప్రాథమిక పాఠశాల సమీపంలో రాజీవ్ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అప్పన్నపేట గ్రామానికి చెందిన పిడుగు తిరుపతి (27) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పిడుగు తిరుపతి ద్విచక్ర వాహనంపై పెద్దపల్లికి వచ్చి తిరిగి అప్పన్నపేటకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గోదావరిఖని వైపు వెళ్తున్న లారీ (ఏపీ 1521 టీబీ 1155) వెనుక నుంచి వేగంగా ఢీకొట్టడంతో తిరుపతి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. తిరుపతి తండ్రి రాయలింగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విద్యార్థి ఆత్మహత్యా యత్నం

- దవాఖానకు తరలించిన పాఠశాల యాజమాన్యం
- ఎంఈఓ శ్రీనివాస్ విచారణ



పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలు

జమ్మికుంట: పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ మందలించాడని విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. పెద్దపల్లి జిల్లా బేగంపేటకు చెందిన గోవిందుల రమేశ్-సరిత దంపతుల కుమారుడు శివప్రసాద్ స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాలలో వసతి గృహంలో ఉంటూ పదో తరగతి చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవులకు ఇంటికి వెళ్లిన శివప్రసాద్ సకాలంలో పాఠశాలకు రాలేదు. గురువారం మధ్యాహ్నం పాఠశాలకు రాగా ప్రిన్సిపాల్ మందలించడంతో శివప్రసాద్ ఎలుకల మందు తాగి అస్వస్థతకు గురయ్యాడు. ఉపాధ్యాయుడు గమనించి అడుగగా ఎలుకల మందు తాగినట్లు చెప్పాడు. పాఠశాల యాజమాన్యం ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించి, తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కాగా, శుక్రవారం ఉదయం విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు వచ్చి పాఠశాల యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు విద్యార్థి సంఘాల నాయకులు తోడయ్యారు. ఎంఈఓ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఎంఈఓ దవాఖానకు వెళ్లి విద్యార్థి పరిస్థితిని చూశారు. వైద్యులతో మాట్లాడారు. పాఠశాలలో విచారణ జరిపారు. ఇదే సమయంలో పాఠశాల ఎదుట బాధితులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. యాజమాన్యం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న ఎస్‌ఐ శ్రీనివాస్ వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఠాణాలో ఫిర్యాదు చేస్తామని బాధితులు, నాయకులు వెళ్లారు. ఈ సంఘటనపై పాఠశాల యాజమాన్యాన్ని వివరణ కోరగా.. విద్యార్థి గత కొన్ని రోజులుగా పాఠశాలకు రావడం లేదనీ, ఎలుకల మందు బయటనే తాగి వచ్చాడని చెప్పారు. విద్యార్థి మాట్లాడిన మాటలు సీసీ కెమెరాల పుటేజీలో రికార్డు అయ్యాయనీ, నిజాలను ఎవరు అడిగినా నివృత్తి చేస్తామని తెలిపారు. కాగా యాజమాన్యం తమ మనోభావాలను దెబ్బతిసేలా వ్యవహరించారని విద్యార్థి సంఘాల నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



దవాఖానలో విద్యార్థితో మాట్లాడుతున్న ఎంఈఓ

చికిత్స పొందుతూ మహిళ మృతి

- వైద్యుడి నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆరోపణ
- దవాఖాన ఎదుట ఆందోళన

కరీంనగర్ హెల్త్: జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. వైద్యుడి నిర్లక్ష్యమే కారణమని బంధువులు దవాఖాన ఎదుట ఆందోళన చేపట్టారు. మృతురాలి భర్త ధని కథనం ప్రకారం.. నగరంలోని ప్రియదర్శిని కాలనీకి చెందిన బామండ్ల రజిత (24) అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబసభ్యులు మంగళవారం స్థానిక ఓ ప్రైవేట్ దవాఖానకు తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యుడు పక్షవాతం అని చెప్పడంతో దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతుండగా శుక్రవారం సాయంత్రం 5 గంటలకు మృతి చెందినట్లు వైద్యుడు తెలిపారు. మధ్యాహ్నం వరకు మాట్లాడిన రజిత సాయంత్రం మృతి చెందడమేంటని బంధువులు వైద్యుడితో వాగ్వాదానికి దిగారు. ''పక్షవాతం వస్తే ఎలా చనిపోతారు.. అసలు చికిత్స ఏం చేశారని''ప్రశ్నించడంతో వైద్యుడు వెళ్లిపోయాడు. పోలీసులు వచ్చి కుటుంబ సభ్యులను సముదాయించినా వినలేదు. దవాఖాన ఎదుట రాత్రి వరకు ఆందోళన చేశారు. ఇప్పటి వరకు రూ. 68 వేలు చెల్లించామనీ, ఆరోగ్యంగా ఉన్న నా భార్యను చంపారని భర్త ధని రోదిస్తూ తెలిపాడు. రోజూ డబ్బులిస్తేనే వైద్యుడు వైద్యం చేసేవాడని ఆవేదన వ్యక్తం చేశాడు. డబ్బులు చెల్లిస్తే రశీదు ఇవ్వకుండా, తెల్ల కాగితంపైనే రాసిస్తారనీ, ఇదేంటని అడిగితే ''మీ ఇష్టం ఉంటే ఉండండి.. లేదంటే వెళ్లిపోండని'' బెదిరింపులకు గురి చేశాడని ఆరోపించారు. కరీంనగర్ నడి బొడ్డున ఉన్న ఈ దవాఖానలో తెల్ల కాగితాలపై బిల్లు ఇవ్వడం ఏంటని ఉన్నతాధికారులు, వైద్యాధికారులకు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులకు ఇస్తున్న బిల్లులను పరిశీలిస్తే జరుగుతున్న తతంగం అంతా బయటికి వస్తుందన్నారు. కాగా మృతురాలికి భర్త, కుమారుడు ఉన్నారు. ఈ సంఘటనపై వైద్యుడు లక్ష్మీనారాయణను సంప్రదించగా మందులు, పరీక్షలకు మాత్రమే డబ్బులు చెల్లించారని తెలిపారు. డిపాజిట్ చేయలేదనీ, వైద్యం చేయడంలో తన నిర్లక్ష్యం లేదని చెప్పారు.



దవాఖాన ఎదుట ఆందోళన చేస్తున్న బంధువులు



రజిత మృతదేహం

గుట్కాల పట్టివేత

మానకొండూర్ రూరల్: మానకొండూర్ మండలం ఖాదరగూడెం స్టేజీ వద్ద శుక్రవారం పోలీసుల తనిఖీల్లో భాగంగా నిషేధిత గుట్కా పొట్లాలను పట్టుకున్నారు. సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ నుంచి వరంగల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సులోంచి ఖాదరగూడెం స్టేజీ వద్ద దిగిన వ్యక్తిపై అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా నిషేధిత గుట్కా పొట్లాలు దొరికాయి. గుట్కా పొట్లాల విలువ సుమారు రూ.6900 ఉంటుందని తెలిపారు. గుట్కాలను తరలిస్తున్న వ్యక్తి పర్లపల్లి గ్రామానికి చెందిన లవన్‌కుమార్‌గా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తోట ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కరీంనగర్ రూరల్: కమాన్‌పూర్‌లోని తమ మామిడితోటను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కాదాసి లక్ష్మణ్ అనే వ్యక్తి కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామంలో తన తండ్రి కాదాసి మల్లయ్య పేరిట సర్వే నంబర్ 116/7లో రెండెకరాల 20 గంటల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో మూడు బోర్లు వేసి, ఎనిమిదేళ్లుగా మామిడి తోట సాగు చేస్తున్నట్లు లక్ష్మణ్ తెలిపారు. భూమి పక్కనే ఉన్న వారు తోట తమదనీ, కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. భూమి హద్దులు నిర్ణయించాలని డివిజన్ సర్వేయర్‌కు దరఖాస్తు చేయగా గురువారం డిప్యూటీ సర్వేయర్ రాగా వారు తిప్పి పంపించారని ఫిర్యాదులో తెలిపారు. శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో వారు కొంత మంది సహకారంతో వచ్చి తోటలోని సుమారు 350 మామిడి చెట్లను నరికి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తోట ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్‌ఐకి ఫిర్యాదు చేశారు.



తోట వద్ద విలపిస్తున్న లక్ష్మణ్ కుటుంబసభ్యులు

'భగీరథ' పనుల్లో వేగం పెంచండి

- నేడు పరిశీలనకు మంత్రుల రాక
- ఏర్పాట్లు పూర్తి చేయండి
- ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ శరత్
- అధికారులతో సమీక్ష

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ) జిల్లాలో మిషన్ భగీరథ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఇన్‌చార్జి కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో 'మిషన్ భగీరథ' ఇంజినీర్లతో పనుల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శనివారం మధ్యాహ్నం 2.45 గంటలకు తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీ కాలనీలోని రా వాటర్ కలెక్షన్ వెల్‌ను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్, తెలంగాణ తాగునీటి సరఫరా కార్పొరేషన్ లిమిటెడ్ (మిషన్ భగీరథ) వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయం సెక్రెటరీ స్మితా సబర్వాల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులపై సమీక్షిస్తారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా మిషన్ భగీరథ పనుల ప్రగతిపై నోట్స్ తయారు చేసి, మంత్రులకు సమర్పించాలన్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఎన్ని సెగ్మెంట్లలో మిషన్ భగీరథ పనులు జరుగుతున్నాయి? ఎన్ని కిలోమీటర్ల పైపులైన్ వేశారు? అని అడిగి తెలుసుకున్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ శరత్

జిల్లాలో 1,155 కిలోమీటర్ల పైపులైన్లకు గానూ 943 కిలోమీటర్లు వేశామని ఇంజినీర్లు వివరించారు. జిల్లాలో నాలుగు పంప్ హౌస్‌ల నిర్మాణం పూర్తయిందనీ, ఈ నెల 15లోగా మోటార్ల బిగింపు పూర్తవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో మిగిలిన 212 కిలోమీటర్ల పైపులైన్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజినీర్లను ఇన్‌చార్జి కలెక్టర్ శరత్ ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ బద్రి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఎస్ఈ అమరేంద్ర, ఈఈ చల్మారెడ్డి, ఆర్డీఓ రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'అల్ఫోర్స్' విద్యార్థినికి
జపాన్ నుంచి ఆహ్వానం


విద్యార్థినిని అభినందిస్తున్న డాక్టర్ నరేందర్‌రెడ్డి

కలెక్టరేట్: స్థానిక అల్ఫోర్స్ టెక్నో ఏసీ కళాశాలకు చెందిన బీ హన్షు సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ప్రదర్శించిన నమూనాకు అబ్బురపడిన జపాన్ ప్రభుత్వం తమ దేశానికి రావాలంటూ ఆహ్వానం పంపిందని విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జపాన్ సాంకేతిక కార్యక్రమమైన 'సకురా'లో సైన్స్ అండ్ టెక్నాలజీలో పరిశోధన చేసి, దానిపై నివేదికను రూపొందించేందుకు హన్షును ఆహ్వానిస్తూ జపాన్ సర్కారు నుంచి లేఖ అందడం గర్వంగా ఉందని తెలిపారు. హన్షు ప్రస్తుతం తమ ఇ టెక్నో ఏసీ కళాశాలలో ఏంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్నట్లు ఆయన వివరించారు. ఆ ప్రభుత్వమే విద్యార్థినికి రాకపోకలకు ఖర్చులతో పాటు వసతి కల్పించనున్నట్లు వివరించారు. విద్యార్థినిని నరేందర్ రెడ్డితోపాటు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.


'తెలంగాణ సినిమా దశదిశ' ఆవిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు

కరీంనగర్ కల్చరల్: ప్రముఖ కవి, సినీ విమర్శకుడు వారాల ఆనంద్ రచించిన 'తెలంగాణ సినిమా దశ దిశ' పుస్తకాన్ని శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ఐటీ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, సినిమా అద్భుతమైన, ప్రభావవంతమైన మాధ్యమమనీ, ఆ మాధ్యమంపై సాంకేతికపరంగా యువత ఎంతో కృషి చేయాల్సిన అవసరముందన్నారు. సినిమా విశ్లేషణ రంగంలో వారాల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు, సినీ నిర్మాత నారదాసు లక్ష్మణ్‌రావు, ప్రముఖ కవి శివకుమార్, జీవీ రామకృష్ణారావు, ఉప్పుల బాలరాజు, వారాల అన్వేశ్, ఫోక్ ఆర్ట్స్ అకాడమీ కృపాదానం, జడ్పీటీసీ సిద్ధం వేణు, తదితరులు పాల్గొన్నారు.

రెస్పిరేటరీ మెడిసిన్ కాన్ఫరెన్స్ షురూ

కరీంనగర్ హెల్త్: కరీంనగర్‌లో 'చెస్ట్ సొసైటీ' ఆధ్వర్యంలో మొదటి రెస్పిరేటరీ మెడిసిన్ కాన్ఫరెన్స్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ వినయ్‌కుమార్ మాట్లాడుతూ, తెలంగాణలోని 500 మంది వైద్యులు హాజరుకానున్నారనీ, ఇది మూడు రోజులపాటు కొనసాగుతుందన్నారు. శుక్రవారం చల్మెడ, ప్రతిమా వైద్య కళాశాలల్లో వర్క్‌షాపు నిర్వహించామన్నారు. 6, 7వ తేదీల్లో వీ కన్వెన్షన్ హాల్‌లో సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. 'ప్రతి శ్వాసలో ఉత్సాహం, ఊపిరికి ఉత్సవం' నినాదంతో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు దేశంలో పేరుగాంచిన వైద్యులు హాజరవుతున్నారని తెలిపారు. శనివారం కాళోజీ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కరుణాకర్‌రెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు. సదస్సును విజయవంతం చేయాలని కోరారు. రెనె దవాఖాన కాన్ఫరెన్స్ హాల్‌లో సీఎంఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.


మాట్లాడుతున్న డాక్టర్ వినయ్‌కుమార్


ఇరుముడులు కడుతున్న ఆలయ అర్చకులు

మార్మోగిన అయ్యప్ప శరణుఘోష

కరీంనగర్ కల్చరల్: భగత్‌నగర్ శ్రీ హరిహర క్షేత్రం అయ్యప్ప దేవాలయం శుక్రవారం అయ్యప్ప శరణుఘోషతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు మంగళంపల్లి రాజేశ్వరశర్మ ఉదయం నుంచే స్వాములకు ఇరుముళ్లు కట్టి శబరిమల యాత్రకు సాగనంపారు. డింగిరి చాణక్యచార్యులు, డీ సంపత్, విజేందర్‌రెడ్డి, భూంరెడ్డి, గంగాధర్, నాగరాజు గురుస్వామి, పంజాల వేణుగోపాల్, శ్రీనివాస్, రాజశేఖర్, హరీశ్, జనార్దన్, సత్యనారాయణ, శ్రీనివాస్, లింగపల్లి సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, సురేశ్ పాల్గొన్నారు .

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- భారత స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షుడు బీఎన్‌రావు
- ఘనంగా ట్రస్ట్ అవతరణ దినోత్సవం



గాయత్రి యజ్ఞం నిర్వహిస్తున్న పతంజలి యోగా సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్ : ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి యోగా చక్కని సాధనమనీ, ప్రతి ఇంటికి యోగాను పరిచయం చేయాలనేదే తమ లక్ష్యమని భారత స్వాభిమాన్ ట్రస్ట్ (పతంజలి యోగా) అధ్యక్షుడు బీఎన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం భారత స్వాభిమాన్ ట్రస్ట్ అవతరణ దినోత్సవం సందర్భంగా సుమంగళి గార్డెన్స్‌లో యోగా టీం ఏర్పాటు చేసిన గాయత్రి యజ్ఞానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఎనిమిదేళ్ల నుంచి సుమంగళి గార్డెన్స్‌లో యోగా టీచర్ బూర్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తరగతులను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ యోగాను విశ్వవ్యాప్తం చేశారనీ, ప్రస్తుతం అన్ని దేశాల్లో యోగా, దాని ఫలితాల గురించి తెలియనివారు లేరని పేర్కొన్నారు. సర్వరోగ నివారిణి అయిన యోగాను సమాజంలో ప్రతి ఒక్కరూ నిత్యం సాధన చేస్తూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. గాయత్రి యజ్ఞం ద్వారా కాలుష్య నియంత్రణతోపాటు కొన్ని వందల రెట్ల ప్రాణవాయివు ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ సందర్భంగా భారత స్వాభిమాన్ ట్రస్ట్‌కు రూ లక్ష చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మెతుకు సత్యం, సిరిసిల్ల కనకయ్య, ఎం. రమేశ్, కే లక్ష్మణ్, శ్రీనివాస్, ఏ సత్యనారాయణ, రాంచంద్రారెడ్డి, సత్యనారాయణ, రవిచంద్ర, సత్యజిత్, తదితరులు పాల్గొన్నారు.



భారత స్వాభిమాన్ ట్రస్ట్‌కు చెక్కును అందజేస్తున్న వీఎన్ రావు

ఎంఈవో మోహన్‌కు శుభాకాంక్షలు



ఎంఈఓకు పుష్పగుచ్ఛమిస్తున్న ఉపాధ్యాయులు

కలెక్టరేట్: కరీంనగర్ మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన జీ మోహన్‌కు పీఆర్టీయూటీఎస్ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఎంఈవోను కలిసిన వారిలో కొత్తపల్లి, కరీంనగర్ రూరల్, అర్బన్ మండల నాయకులు జీ మల్లేశం, ఎన్. పర్శరాములు, బాల్‌రెడ్డి, సీహెచ్ ఈశ్వరయ్య, మనోహర్‌రెడ్డి, ఎంఏ రవూఫ్, ఎంఏ గౌస్, టీ అనిల్‌కుమార్, ఎన్. నాగేశ్వర్‌రావు, తదితరులున్నారు.

ప్రశాంతంగా 'త్రీ ఆర్స్' పరీక్షలు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

కలెక్టరేట్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మూడు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థుల ప్రతిభను వెలికితేసేందుకు శుక్రవారం నిర్వహించిన 'త్రీ ఆర్స్' పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు థర్డ్ పార్టీ టీచర్లతో జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల్లో అభ్యసనాభివృద్ధిస్థాయిని నిర్ణయించే క్రమంలో తెలుగు, ఇంగ్లిష్, గణితం సబ్జెక్టుల్లో పరీక్షలు పెట్టారు. ఇవి విద్యార్థుల స్థాయిని అంచనా వేసేందుకు దోహదపడతాయని పరీక్షల నిర్వహణ రాష్ట్ర పరిశీలకుడు ఎం. రాజయ్య పేర్కొన్నారు. ఏఎంఓ డీ శ్రీనివాస్, ఎస్‌సీఎక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్ మాధురి పర్యవేక్షించారు.



బుర్రా వెంకటేశంకు విన్నవిస్తున్న మాదాసు శ్రీనివాసరావు

మూడు చక్రాల వాహనం అందించండి

- క్రీడా శాఖ కార్యదర్శికి మాదాసు వినతి

కరీంనగర్ స్పోర్ట్స్ : తనకు మూడు చక్రాల వాహనం అందించాలని అర్జున అవార్డు గ్రహీత, పారా ఒలింపిక్స్ ఆఫ్ ఇండియా సభ్యుడు, దివ్యాంగుడు మాదాసు శ్రీనివాసరావు తెలంగాణ టూరిజం, క్రీడా శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశానికి వినతిపత్రం అందించారు. ఆయన శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయానికి వెళ్లగా, విషయం తెలుసుకున్న క్రీడా శాఖ కార్యదర్శి వెంకటేశం స్వయంగా వచ్చి వినతిపత్రం స్వీకరించి, సానుకూలంగా స్పందించారు. మాదాసు శ్రీనివాసరావుకు సహాయ సహకారాలు అందించాలని క్రీడా శాఖ అధికారులను ఆదేశించారు.

డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

కరీంనగర్ క్రైం: పోలీస్‌స్టేషన్ల నిర్వహణ, వాహనాల వినియోగంతోపాటు వివిధ విభాగాల నిర్వహణ కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వివిధ రేంజ్‌లకు చెందిన డీఐజీలు, కమిషనర్లు, జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ పోలీస్ యాప్ వినియోగం కోసం ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు జిల్లాకు ఒక నిపుణుడిని కేటాయించామన్నారు. స్టేషన్ నిర్వహణ వివిధ రకాల అవసరాలను గుర్తించి, ప్రతిపాదనలు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్ డీఐజీ ప్రమోద్‌కుమార్, సీపీ కమలాసన్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, సంజీవ్‌కుమార్, ఏసీపీలు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేసు దర్యాప్తులో నాణ్యత పాటించాలి

- కరీంనగర్ రేంజ్ డీఐజీ ప్రమోద్‌కుమార్

కరీంనగర్ క్రైం

వివిధ రకాల కేసుల దర్యాప్తుల్లో నాణ్యత ప్రమాణాలు ఉండాలని కరీంనగర్ రేంజ్ డీఐజీ ప్రమోద్‌కుమార్ సూచించారు. కమిషనరేట్‌లో బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేరాల ఛేదన, నియంత్రణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. కరీంనగర్ రేంజ్‌లోని పోలీసులు రాష్ట్రంలో రేంజ్‌ను నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ కమలాసన్‌రెడ్డి, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడిగా రవీందర్



తూము రవీందర్

కలెక్టరేట్: తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా వీణవంక తహసీల్దార్ తూము రవీందర్‌ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఫయాజ్‌అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఈ నియామకంపై నిర్ణయం తీసకున్నట్లు పేర్కొన్నారు. రవీందర్ మాట్లాడుతూ, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం

హౌసింగ్‌బోర్డుకాలనీ: భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధికార ప్రతినిధిగా జానపట్ల స్వామిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో బీజేపీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సంజయ్, ఇతర నాయకులందరికీ స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

7న 'నా బిడ్డ దొరసాని' పరిచయ కార్యక్రమం

కరీంనగర్ కల్చరల్ : సమైక్య సాహితీ ఆధ్వర్యంలో రచయిత మామిడి కిరణ్ తొలి నవల 'నా బిడ్డ దొరసాని' పరిచయ కార్యక్రమాన్ని స్థానిక ఫిలింభవన్‌లో ఈ నెల 7న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు సమైక్య సాహితీ అధ్యక్ష, కార్యదర్శులు మాడిశెట్టి గోపాల్, కేఎస్ అనంతాచార్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తుల ఉమ హాజరవుతారనీ, విశిష్ఠ అతిథులుగా డాక్టర్ నలిమెల భాస్కర్, డాక్టర్ గండ్ర లక్ష్మణ్‌రావు, గౌరవ అతిథులుగా డాక్టర్ బీ మధుసూదన్‌రెడ్డి, పుల్లూరి ప్రభాకర్, కూకట్ల తిరుపతి, ఛత్రపతి శ్రీనివాస్, చిత్ర దర్శకులు కాంపల్లి ఆర్కె, జీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొంటారని వివరించారు. ప్రముఖ కథా రచయిత డాక్టర్ బీవీఎన్ స్వామి పుస్తక సమీక్ష చేస్తారనీ, ఇటీవల ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా హైదరాబాద్‌లో మంత్రి ఈటల రాజేందర్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అధికసంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

టవర్‌సర్కిల్: నగరంలోని పలు కాలనీలకు నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ ఆపరేషన్స్ పీ అశోక్ తెలిపారు. విద్యుత్ లైన్లు, రోడ్డు మరమ్మతుల కారణంగా అల్కాపురికాలనీ, కోతిరాంపూర్, కట్టరాంపూర్, పోశమ్మవాడ, ఆటోనగర్, హైదరాబాద్‌రోడ్డు, 11కేవీ ఐబీ ఏరియా పరిధిలోని సీవీఆర్ఎన్ రోడ్డు, 7 హిల్స్ ఏరియా, ఐబీ చౌరస్తా, పద్మనాయక ప్రాంతం, సర్కస్‌గ్రౌండ్, మానేర్ హోటల్, గీతాభవన్, మంకమ్మతోట ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందనీ, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

'ఆలయాలు సంస్కృతికి నిలయాలు'

మల్లాపూర్: ఆలయాలు సంస్కృతికి నిలయాలని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకుడు శ్రీనివాస రాఘవచార్యులు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ లక్ష్మీవెంకటేశ్వరాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ప్రవచనాలు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి మనిషి తప్పనిసరిగా భక్తి భావం పెంపొందించుకోవాలనీ, మానసిక ప్రశాతంత కలిగేందుకు ఆధ్యాత్మిక చింతన ఉండాలని తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు వొద్దిపర్తి వెంకటరమణాచార్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణాల్లోనూ 'ప్రక్షాళన'

- త్వరలోనే భూ రికార్డుల శుద్ధి
- వెలుగులోకి రానున్న కబ్జాలు
- పరిష్కారం కానున్న వివాదాలు



కరీంనగర్ పట్టణ ముఖ చిత్రం (ఫైల్)

కార్పొరేషన్, నమస్తే తెలంగాణ: పల్లెల్లో భూ రికార్డుల ప్రక్షాళనను విజయ వంతంగా పూర్తి చేసిన సర్కారు, తాజాగా పట్టణాల్లోనూ ప్రక్షాళన దిశగా ముందుకు సాగుతున్నది.. ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు రాగానే సర్వే చేసేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.. పట్టణ భూ రికార్డుల ప్రక్షాళనతో కబ్జాదారుల గుప్పిట్లో ఉన్న భూములు చెరవీడనున్నాయి.. ముఖ్యంగా జిల్లాలోని కరీంనగర్, హుజూ రాబాద్, జమ్మికుంట పట్టణాల్లో ఆక్రమణకు గురైన భూములు తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి రానున్నాయి..అదేవిధంగా వివాదాల్లో ఉన్న బల్దియా స్థలాల చిక్కుముడులు వీడనున్నాయి..

కుంటలు, పార్కు స్థలాలకు మోక్షం..

కరీంనగర్ నగరపాలక సంస్థలో పెద్దసంఖ్యలో పార్కు స్థలాలు, కుంటలు ఆక్రమణకు గురయ్యాయి.. అలాగే అనేక స్థలాలపై ఇప్పటికీ కోర్టుల్లో వివాదాలు నడుస్తూనే ఉన్నాయి. ఈ భూ ప్రక్షాళనతో కబ్జాలకు గురైన భూముల లెక్కలు తేలే అవకాశాలున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.. సమైక్య పాలనలో పట్టణాల్లో అనేక ప్రభుత్వ స్థలాలు ఆక్రమార్కుల గుప్పిట బందీలయ్యాయి.. కరీంనగర్ మున్సిపాలిటీ 2011 లెక్కల ప్రకారం 54 స్థలాలు ఉన్నట్లు చూపించారు. వీటిల్లో ఇప్పటికే 10కి పైగా స్థలాలు ఎక్కడ ఉన్నాయో బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులకే తెలియని దుస్థితి.. వీటికి తోడుగా అనేక రెవెన్యూ భూములు సైతం ఆక్రమణకు గురయ్యాయి. కాగా ప్రస్తుతం అనేక పార్కు స్థలాల్లో కబ్జాదారులు పాగా వేసినట్లు తెలుస్తున్నది.. వీటితో పాటుగా 22 ఏళ్ల క్రితం రెవెన్యూ అధికారులు విడుదల చేసిన రికార్డుల ప్రకారం నగరంలో 14కు పైగా కుంటలు, చెరువులు ఉన్నట్లు పేర్కొన్నారు. వీటిలో లక్ష్మీనగర్ ప్రాంతంలో జజిరమ్మకుంట, జ్యోతినగర్ ఏరియాలో బావుసాయికుంట, కార్ఖనగడ్డలో పిల్లికుంట, హుస్సేనిపురలో షేక్‌కుంట, రోజ్ థియేటర్ ప్రాంతంలో దిద్దికుంట, గోద్దాంగడ్డ కుడివైపు వెంకట్రాయకుంట, మంకమ్మతోట లో ఆవదికుంట, రాంనగర్‌లో తుమ్మలకుంట, సుభాష్‌నగర్‌లో రాయికుంట ఇలా అనేకం ఉండేవి. కాగా ఇవి క్రమేణా కబ్జాకు గురై కొత్త కాలనీలు వెలిశాయని పూ ర్వీకులు చెబుతున్నారు. పక్కాగా భూ ప్రక్షాళనతో ఈ కుంటల స్థలాల లెక్కలు తెలే అవకాశంముందన్న వాదనలున్నాయి. వీటితో పాటుగా ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం, మున్సిపాలిటీ భూములు, పార్కు స్థలాల వివాదాలు కొలిక్కి వచ్చే అవకాశా లున్నాయి..

ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..

కాగా నగరాలు, పట్టణాల భూ ప్రక్షాళనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుంది. ము ఖ్యంగా ఈ ప్రాంతంలో గజం స్థలం కూడ చాలా ఖరీదుతో కూడుకొవడం.. అనేక ప్రాంతాల్లో వివాదాలు ఉండడంతో వీటిపై పక్క మార్గదర్శకాలను సిద్ధం చేయనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. మార్గదర్శకాలు రాగానే సర్వే చేపడతామన్నారు. సర్వే తర్వాత చెరువులు, కుంటలు, రహదారులు, రియల్ వెంచర్లు, ఖాళీ స్థలాలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సముదాయాలు, సంస్థలు, ప్రభుత్వ కార్యాలయా లకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసే అవకాశాలున్నాయి..

ప్రతి పల్లెనూ అభివృద్ధి చేస్తాం

- వీధివీధినా అంతర్గత రోడ్లు వేస్తాం
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కరీంనగర్ రూరల్: నియోజకవర్గంలోని ప్రతీ పల్లె నూ అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తామని ఎమ్మె ల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. శుక్రవారం కొత్తపల్లి మండలం ఖాజీపూర్ పరిధిలోని ఐలవానిపల్లిలో రూ. 2.70 కోట్లతో చేపట్టనున్న రో డ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కేవలం 250 మంది ఓటర్లుండే ఈ పల్లెను సీమాంధ్ర పాలకులు పట్టించుకోలేదన్నారు. గ్రామస్తులు రోడ్డు సౌకర్యం లేక నానా తిప్పలు పడుతున్నారని చెప్పారు. ఈ దీన స్థితిని గమనించే రోడ్ల నిర్మాణానికి సంకల్పించామన్నారు. ఇప్పటికే రూ. 40 లక్షలతో సీసీ రోడ్లు వేశామన్నారు. దారికి ఇరువైపుల ఉన్న గ్రానైట్ బండలను తొలగించాలని యాజమానులకు సూచించారు. రైతులు సహకరించాలని కోరారు. ఇరువైపుల ఉన్నవారు స్వ చ్ఛందంగా స్థలాలను ఇవ్వాలని అర్థించారు. ప నులు పారదర్శకంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదన్నారు. సర్పంచ్ రామగిరి అలివేలు మంగ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే గంగులకు ఎళ్లకాలం రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలోఎంపీపీ వాసాల రమేశ్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ జమిలోద్దీన్, చంద్రశేఖర్ రావు, గ్రంథాలయ చైర్మన్ ఏను గు రవీందర్‌రెడ్డి, కరీంనగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, సర్పంచులు ఆరె అనిల్‌కుమార్, దావ కమల , శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల రవీందర్, శంకర్ గౌడ్, కర్ర శేఖర్, మధు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

గంగాధర: వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం మండల టీఆర్ఎస్ రైతు సమన్వయ సమితి ఆధ్వర్యంలో గంగాధరలో పా లాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా సమి తి మండలాధ్యక్షుడు పుల్కం గంగయ్య, రైతు సెల్ వరాల సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రాజెక్టులు పూర్తి చేస్తూ నిరంతర కరెంట్ ఇస్తున్న సీఎంకు రైతులు రుణపడి ఉంటారని చెప్పారు. సర్పంచ్ నేరేళ్ల భూమగౌడ్, ఎంపీటీసీ బావు మల్లేశం, బాషు ఉన్నారు.

పాఠశాలల్లో రాష్ట్ర మానిటరింగ్ బృందం తనిఖీ



వేములవాడ : నూకలమర్రిలో విద్యార్థులను పరీక్షిస్తున్న రాష్ట్ర బృందం

వేములవాడ రూరల్ : విద్యాబోధన సమర్థవంతంగా కొనసాగిస్తున్నారని రాష్ట్ర పరిశీలన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నూకలమర్రి గ్రామంలోప్రాథమిక, ఉన్నత పాఠశాలలో రికార్డులు, పరీక్ష పత్రాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉందనీ, బోధనా పద్ధతులు బాగున్నాయన్నారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలన సభ్యులు రాజేశంగౌడ్, ప్రధానోపాధ్యాయులు పంజాల వెంకటేశ్వర్లు, తిరుపతినాయక్, శ్రీనివాస్, శ్రీలత విద్యార్థులు ఉన్నారు.

బోయినపల్లి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఆర్‌వీఎం రాష్ట్ర పరిశీలకులు ఎన్ సుదర్శన్ తనిఖీ చేశారు. శుక్రవారం విలాసాగర్, బోయినపల్లి ప్రాథమిక పాఠశాల, కస్తూ ర్బా పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని కోరారు. విద్యార్థులను ఆయన పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అర్థవంతం అయ్యే విధంగా విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సుచించారు. ఆయనవెంట ఇన్‌చార్జి ఎంఈవో శ్రీనివాస్, సీఆర్పీలు రాం ప్రసాద్, శ్రీనివాస్ ఉన్నారు.

ఇల్లంతకుంట : మండలంలోని ఒగులాపూర్ గ్రామంలోని యూపీఎస్ పాఠశాల, గాలిపల్లి ప్రాథమిక పాఠశాల, పొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను రాష్ట్ర మానిటరింగ్ బృందం శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు దివాకర్, అర్జున్, మండల విద్యాధికారి బన్నాజి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బోయినపల్లి : విద్యార్థులను ప్రశ్నిస్తున్న రాష్ట్ర పరిశీలకులు

సాంప్రదాయాలు కాపాడేందుకే అర్చక నిధి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ

కరీంనగర్ కల్చరల్ : సనాతన హిందూ ధర్మ ప్రకారం ఆలయ సంప్రదాయాలను కాపాడేందుకే గ్రామీణ ప్రాంతాల్లో నిత్యపూజలు జరగాలనే ప్రభుత్వం అర్చక నిధి కింద రూ.100 కోట్లు కేటాయించిందని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం దేవాదాయ, ధర్మదాయ శాఖ కార్యాలయంలో అర్చక సమాఖ్య-2018 డైరీని ఆవిష్కరించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రాంతంలో ఉన్న 12,265 దేవాలయాల అభివృద్ధికి కంకణం కట్టుకొని అధ్యాత్మిక భావనతో ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నాడని కొనియాడారు. అర్చకుల సంక్షేమానికి, భవిష్యత్‌కు, వేల్ఫేర్ ఫండ్‌కు రూ. 100 కోట్లు కేటాయించారన్నారు. జీవోనెంబర్ 577 ప్రకారం సెక్షన్ 65-ఎ, 6 ఎ, 6 బి దేవాలయాల అర్చకులకు, ఉద్యోగులకు వేతన సవరణ చట్టం 2015 పీఆర్సీ ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. 2017 సెప్టెంబర్ 15న ప్రగతి భవన్‌లో జీవో విడుదల చేశారనీ, ఈ నేపథ్యంలో 115 కోట్లు విడుదల చేశారని చెప్పారు. డిసెంబర్ 1 నుంచి వేతనాలు అందించడానికి దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మొదటి విడతగా రూ. 10కోట్లు విడుదల చేసి 800 మందికి అందించడం సంతోష కరమన్నారు. కేసీఆర్ మాట ప్రకారం అర్చక ఉద్యోగులు నూతన వేతన స్థిరీకరణ ప్రకారం వేతనాలు అందిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షుడు శ్రీనివాస సుదర్శన, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొండపాక సత్యనారాయణ, జగిత్యాలజిల్లా అధ్యక్షుడు ఆంజనేయచారిలు పాల్గొన్నారు.

అధ్యక్షుడిగా రాజేశ్వర శర్మ..

బ్రాహ్మణ సేవా సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా చెరువు రాజేశ్వరశర్మను నియమించినట్లు బ్రాహ్మణసంఘం గౌరవ అధ్యక్షుడు, అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్ర శర్మ ప్రకటించారు. గతంలో ఉమ్మడి జిల్లా బ్రహ్మణ సమితి అధ్యక్షునిగా కొనసాగిన రవీందర్‌రవు నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనలేదని భావించి రాజేశ్వర శర్మను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నియమాకం రెండు సంవత్సరాల పాటు ఉంటుందని, పూర్తిస్థాయి కార్యవర్గాన్ని నియమించుకోవాలని ఆయన సూచించారు.



రాజేశ్వరశర్మను సత్కరిస్తున్న ఉపేంద్రశర్మ

ఎరడపల్లిలో శతాధిక వృద్ధుడి మృతి

శంకరపట్నం: మండలంలోని ఎరడపల్లి గ్రా మంలో శతాధిక వృద్ధుడు మృతి చెందాడు. పెద్దాపురం మల్లయ్య అనే 108 సంవత్సరాల వృద్ధుడు శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇతని భార్య పోచమ్మ వయసు 95 సంవత్సరాలు. ఇప్పటి వరకు ఆరోగ్యంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. వీరికి ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్లు. కొడుకు గతంలోనే మృతి చెందాడు. గత నెల రోజుల వరకు కూడా మల్లయ్య ఆరోగ్యంగా ఉండి తన పనులు తను చేసుకునేవాడు. ఇటీవలనే అస్వస్థతకు గురయ్యాడు. కాగా బాధితులను పలువురు పరామర్శించారు.

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత



Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

Continue From Jan 5th

53) (A): Ovulation takes place When the blood level of luteinizing hormone is high
(R): Luteinizing hormone is responsible for ovulation
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

54) Correct sequence of hormone secretion from the beginning of menstruation is
1) FSH, progesterone, estrogen
2) Estrogen, FSH, Progesterone
3) FSH, estrogen, progesterone
4) Estrogen, progesterone, FSH

55) Which of the following chemicals can be used under chemical methods for contraception ?
1) Lactic acid 2) Boric acid
3) Citric acid 4) All of these

56) Find the correct match

Column I	Column II
a) Phenotype	i) G. Shull
b) Heterosis	ii) Johansson
c) Heterozygous	iii) Correns
d) Incomplete dominance	iv) Bateson

1) a-ii,b-I,c-iv,d-iii 2) a-ii,b-I,c-iii,d-iv
3) a-iv,b-I,c-iii,d-ii 4) a-I,b-ii,c-iii,d-iv

57) When red and white flowered Mirabilis plants are crossed all pink flower are produced in F1 generation . When F_1 progeny is selfed, the expected phenotypic and genotypic ratios are, respectively
1) 1:2:1 & 3:1 2) 3:1 & 1:2:1
3) 1:2:1 & 1:2:1 4) 1:1 & 1:1:1

58) In a cross in Drosophila, the heterozygous member with gray body (b+) and long wings (vg+) was crossed with the one with black body and vestigial wings. The progeny had the following ratio: grey vestigial-24; grey long- 126; black long -26; black vestigial-124;. What is the frequency of recombinants in the population ?
1) 15.8% 2) 16.7 %
3) 17.5 % 4) 14.5 %

59) According to Mendelism, which character is showing dominance ?
1) Terminal position of flower
2) Green color in seed coat
3) Wrinkled seeds
4) Green pod color

60) Hemophilia is more commonly seen in human males than in human females because
1) This disease is due to a Y-linked recessive mutation
2) This disease is due to a x-linked recessive mutation
3) This disease is due to a x-linked dominant mutation
4) A greater proportion of girls die in infancy

61) ABO blood group in humans are controlled by gene I. It has three alleles- IA, IB and I. Since there are three different alleles ,six different genotypes are possible . How many phenotypes can occur ?
1) Three 2) One 3) Four 4) Two

62) In Which one of the following combinations , 1-4, of the number of chromosomes is the present day hexaploid wheat correctly represented ?

Combination	1	2	3	4
Monosomic	21	7	21	41
Haploid	28	28	7	21
Nullisomic	42	40	42	40
Trisomic	43	42	43	43

63) Which one of the following triplet codes is correctly matched with its specificity for an amino acid in protein synthesis or as a start or stop codon ?
1) UCG-Start 2) UUU-Stop
3) UGU-Leusine 4) UAC-Tyrosine

64) The production of a human protein in bacteria by genetic engineering is possible because
1) Bacterial cell can carry out the RNA splicing reactions
2) The mechanism of gene regulation is identical in humans and bacteria
3) The human chromosome can replicate in bacterial cell
4) The genetic code is universal

65) During transcription , holoenzyme RNA polymerase binds to a DNA sequence and the DNA assumes a saddle-like structure at that point. What is that sequence called ?
1) CAAT box 2) GGTT box
3) AAAT box 4) TATA box

66) Which one of the following statement is true for protein synthesis (translation) ?
1) Amino acids are directly recognized by mRNA
2) The third base of the codon is less specific
3) Only one codon codes for an amino acid
4) Every tRNA molecule has more than one amino acid attachment site

67) Which one correctly describes homologous structures ?
1) Organs with anatomical similarities but performing different functions
2) Organs with anatomical similarities but performing same functions
3) Organs that have no function now but had an important function in ancestors
4) Organs appearing only in embryonic stage and disappearing later in the adult

68) Potato and sweet potato have edible parts that are
1) Homologous 2) Analogous
3) Recent introductions
4) Two species of the same genus

69) Which of the following is the correct sequence of events in the origin of new species according to Darwinism ?
1) Natural selection, variation & their inheritance , survival of fittest, struggle for existence , high rate of reproduction
2) High rate of reproduction ,constancy in number, struggle for existence, inheritable variations, survival of fittest natural selection
3) High rate of reproduction, variations, constancy in number, struggle for existence, survival of fittest
4) Variation, high rate of reproduction , constancy in number, struggle for existence, survival of fittest, natural selection

70) A prescription letter reads the following treatment advise – Metronidazole, Tinidazole, Emetine. Which amongst the following diseases is it dealing with ?
1) Dengue 2) Malaria
3) Amoebiasis 4) Pneumonia

71) Which of the following immunity is conferred by the transfer of immune products such as antibodies from an individual into a non-immune individual ?
1) Adaptive immunity
2) Specific immunity
3) Active immunity
4) Passive immunity

72) The use of cannabis products(bhang, charas,ganja,marijuana, and hashish)
1) Causes depression of brain activity and feeling of calmness
2) Alters thought , perception, and feelings
3) Suppresses brain function and relieves pain
4) Stimulates the nervous system and increases alertness and activity

73) Cybrid is a result of
1) Fusion of cytoplasm and nuclei of the two somatic cells
2) Fusion of cytoplasm of two somatic cells but the nuclei remain unfused
3) Fusion of cytoplasm of two somatic cells, but the nucleus of one cell persists and the nucleus of the second cell degenerates
4) Fusion of cytoplasm of two somatic cells, but one part of the nucleus of one cell fuses with the entire nucleus of the second cell

74) Which one of the following is an example of carrying out biological control of pests/diseases using microbes ?
1) Nucleo polyhedral virus against white rust in Brassica
2) Bt-cotton to increase cotton yield
3) Lady bird beetle against aphids in mustard
4) Trichoderma sp. against certain plant pathogens

75) The conventional method for naming restriction enzymes is followed. In case of Eco RI, the "R" indicates
1) Genus 2) Species
3) Name of the scientist 4) Strain

76) Restriction endonucleases are most widely used in recombinant DNA technology . They are obtained from
1) Bacteriophage 2) Bacterial cells
3) Plasmids 4) All prokaryotic cells

77) DNA fingerprinting refers to
1) Techniques used for the identification of fingerprints of individuals
2) Molecular analysis of profiles of DNA samples
3) Analysis of DNA samples using imprinting devices
4) Techniques used for molecular analysis of different specimens of DNA

78) Which of the following cry gene codes for the protein which can control the corn borer effectively ?
1) cry I Ac 2) cry II Ab
3) cry I A b 4) cry II Ac

79) Which of the following techniques is based upon the principle of antigen-antibody interaction ?
1) PCR 2) ELISA
3) Recombinant DNA technology
4) RNA interference

80) The capacity to blend with surroundings is called
1) Hibernation 2) Mimicry
3) Camouflage 4) Aestivation

81) The increased number & density of species in the region of ecotone is called
1) Edge effect
2) Sympatric speciation
3) Dominance 4) Abundance

82) The interaction between two living organisms of different species which is beneficial to both but is not obligatory because they can live without each other is known as
1) Proto-cooperation
2) Mutualism or symbiosis
3) Commensalism 4) Amensalism

83) Sacred groves are especially useful in
1) Generating environmental awareness
2) Preventing soil erosion
3) Year-round flow of water in rivers
4) Conserving rare and threatened species

84) The amount of living material & nutrients present in different trophic levels & soil at any given time are called, respectively
1) Standing state & standing crop
2) Standing crop & standing state
3) Standing state & standing quality
4) Biomass & standing crop

85) Which one of the following is not a functional unit of an ecosystem ?
1) Decomposition 2) Productivity
3) Stratification 4) Energy flow

86) Threats to biodiversity come from
1) Habitat loss
2) Over exploitation
3) Intensive agriculture
4) All of the above

87) Establishment of national parks and sanctuaries is a strategy for
1) Conservation of wildlife
2) Studying wildlife biology
3) Creating awareness about wildlife
4) Preventing wild animals entering villages

88) Greenhouse gases are
1) Absorbers of long-wave radiations from the earth
2) Transparent to both solar radiations and long-wave radiation from the earth
3) Absorbers of solar radiations for warming the atmosphere
4) Transparent to emissions from the earth for passage into outer space

Key

53) 1	54) 3	55) 4	56) 1	57) 3	58) 2
59) 4	60) 2	61) 3	62) 4	63) 4	64) 4
65) 4	66) 2	67) 1	68) 2	69) 2	70) 3
71) 4	72) 2	73) 3	74) 4	75) 4	76) 2
77) 2	78) 3	79) 2	80) 3	81) 1	82) 1
83) 4	84) 2	85) 3	86) 4	87) 1	88) 1

What is dimensional analysis?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

P. Sreenivas
Physics Sr.Faculty,
Hyderabad
9700724464



Long Answer Questions

Continue from Dec 24th **Senior inter**

10) State basic postulates of Bohr's model of Hydrogen atom & hence derive an expression for the radius or orbit and the energy of orbital electron in a hydrogen action.

A) BOHR'S POSTULATES: -

→ Electron can revolve around the nucleus in certain orbits called stationery orbits. And the coulombs force of attraction between electron and positively charged nucleus provides necessary centripetal force $\frac{K(Ze)(e)}{r^2} = \frac{my^2}{r}$

→ The angular momentum of the electron is equal to integral multiple of $\frac{h}{2\pi}$ i.e., mvr = $\frac{nh}{2\pi}$, where n – 1, 2, 3, ... principle quantum numbers.

→ Electrons in the stationary orbits have a definite amount of energy which equals to the total energy of the electron in that orbit. So, they revolve without radiating energy

→ Energy is radiated or absorbed when an electron jumps from one stationery orbit to another stationery orbit. This energy is equal to the energy difference between these two orbits and emitted or absorbed as one quantum of radiation of frequency (v) given by planck's equation

$E_2 - E_1 = hv \Rightarrow E_2 - E_1 = hv = \frac{hc}{\lambda}$

This frequency is called Bohr's frequency condition or Bohr's frequency

RADIUS OF BOHR'S ORBIT: When mass of the nucleus is large compared to revolving electron then electron revolues around the nucleus in circular orbit. According to first postulate $\frac{K(Ze)(e)}{r^2} = \frac{mY^2}{r}$ ------- ⍰

According to 2nd postulate $mvr = \frac{nh}{2\pi} (OR)\ V = \frac{NH}{2\pi MR}$ ---- ⍰

After solving equations r= $\frac{n^2h^2}{4\pi^2KZe^2m}$

For nth orbit $r_n = \left[\frac{n^2}{4\pi^2Kme^2}\right]\frac{n^2}{z}$ ----------- ⍰

→ For hydrogen atom z = 1, radius of the 1st orbit
$r_1 = 0.529\times10^{-10}$ m ≙ 0.53 A^o

This value is called Bohr's radius & orbit is called Bohr's orbit

→ In general radius of nth orbit of a hydrogen like atom is given by $r_n = 0.53 \times \frac{n^2}{z} A^o$

ENERGY OF ELECTRON IN THE ORBIT: The kinetic energy of electron revolving round the nucleus in nth orbit is given by

$K_n = \frac{1}{2}mv^2 = \frac{2\pi^2K^2e^4m}{n^2}\cdot\frac{z^2}{n^2}$ --------- ⍰ $\therefore K_n \alpha \frac{z^2}{n^2}$

→ If the reference level is at infinite then electrostatic P.E. is given by $U_n = \frac{-K(Ze)(e)}{r_n} = -Ke^2\left[\frac{4\pi^2KMZe^2}{n^2h^2}\right]$

$\therefore U_n = \frac{-4\pi^2K^2e^2M}{h^2}\left(\frac{Z^2}{n^2}\right)$ ------ ⍰

Total energy of the $E_n = K_n + U_n = \frac{-2\pi^2K^2mz^2e^4}{n^2n^2}$ in the nth orbit En = $\frac{-2\pi^2K^2e^4m}{n^2}\left(\frac{z^2}{n^2}\right)$ ....⍰

Above equation can be simplified as $En = -13.6\frac{z^2}{n^2}ev$


→ When -13.6 ev in the T.E. of the e- in the ground state of an Hydrogen atom

∴ P.E . : K.E.: T.E = - 2:1:-1.

11) Explain the principle and working of a nuclear reactor with the help of a diagram

A) NUCLEAR REACTOR: - A nuclear reactor is a device in which nuclear fission can be carried out through sustained & a controlled chain reaction. By making use of Uranium as a fuel, the products such as neutrons, Radio isotopes & heat energy are produced.

Construction: A nuclear reactor consists of thick blocks of carbon surrounded by thick absorbing walls of concrete as in fig



→ The other parts of the nuclear reactor are as follows

1) **Nuclear Fuel: -**
The fissionable material used in the reactor is called nuclear fuel. The nuclear fuels used are natural Uranium, enriched uranium platinum U – 233

2) **Moderator:** Moderators are used to slow down the fast moving neutrons those participate in fission process. Heavy water, graphite are used as moderators.

3) **Control Rods: -** Control rods absorb the neutrons and control the chain reaction. Cadmium & boron are used as control rods.

4) **Coolant**: -The heat generated in fuel elements is removed by using suitable coolant to flow around them. The coolants used are water, molten sodium etc.

5) **Protective Shield: -** Nuclear radiations are harmful for human body. To protect from these radiations thick walls of cement, concrete & lead is provided around the reactor. This is called shielding.

Working of Reactor: - Uranium fuel rods are placed in the aluminum cylinders which are separated by some distance. The graphite moderator is placed in between the fuel cylinder. When a few ^{235}U nuclei undergo fission, fast neutrons are liberated. These neutrons pass through graphite moderator, it slows down the fast moving neutrons. These are captured by U^{235} to carry out chain reaction the heat generated is used for heating water & produce steam. This steam is made to rotate turbines and generate electricity

Uses:
i) To generate electric power
ii) To produce nuclear fuel plutonium – 239 & other Radioactive materials

INTER SPECIAL PHYSICS

12) What is radioactivity? State the law of radioactive decay, show that radioactive decay is exponential in nature.

A) Radio – Activity: - It is a nuclear phenomenon in which an unstable nucleus disintegrate spontaneously by emitting α, β, γ rays is called Radio – activity.

Law of Radioactivity Decay: -
The no of nuclei decaying per unit time at any instant is directly proportional to the number of nuclei (N) present at that instant & is independent of the external physical conditions like temperature, pressure, chemical composition etc.

Explanation: -

→ Let N be the number of radioactive atoms present at a time t & N_o is the initial no of radioactive nuclei

→ Let d_N atoms disintegrates in time dt according to the law of radioactive decay $\frac{dN}{dt} \alpha N \Rightarrow \frac{dN}{dt} = -\lambda N$ ------ ⍰

Where λ - proportionality constant & is called decay constant (or) disintegration constant

→ -ve sign indicates that as time increased N decreases

$\frac{dN}{N} = -\lambda dt$ I.O.B.S

$Log_e N = -\lambda t + C$, C – constant of integration


At time t = 0, N = N_o

We get $log_e N_o = e$

$log_e N = -\lambda t + log_e N_o$

$log_e N - log_e N_o = -\lambda t$

$log_e\left(\frac{N}{N_o}\right) = -\lambda t$ ∴ $N = N_o e^{-\lambda t}$



→ Above equation is known as the decay law. It is an exponential law

Very Short Answers

1. PHYSICAL WORLD **Junior inter**

1) What is Physics?
A) i) Physics deals with the study of the basis laws of nature and their manifestation in different phenomena
ii) The basic laws of physics are universal and apply in widely different context and conditions

2) What is discovery of C.V. Raman?
A) Sir C.V. Raman discovered Raman effect scattering of light by molecules is known as Raman effect

3) Which of the following has symmetry
a) Acceleration due to gravity (b) law of gravitation
A) a) Acceleration due to gravity is symmetry
b) Law of gravitation is symmetry

4) What is contribution of S. Chadra Sekhar to Physics?
A) Chadra Sekhar limit structure and evolution of stars i.e. Chadra sekhar limt = 1.4 times of mass of sun

5) What are the fundamental forces in nature?
A) They are four fundamental forces in nature
1) The Gravitational force
2) The Electromagnetic force
3) The strong nuclear force and
4) The weak nuclear force

2. UNITS AND MEASUREMENTS

1) Distinguish between Accuracy and Precision?
A)

Accuracy	Precision
1) The degree of closeness of a measured value to its true value is accuracy	1) The degree of closeness among several measured value is precision
2) It depends on the errors	2) Precision depends on the least count of the measuring instrument

2) What are the different types of errors that can occur in a measurement?
A) Mainly they are three types of errors
1) Systematic errors
2) Random errors 3) Gross erros

3) Distinguish between fundamental units and derived units?
A) Fundamental units: - The units of the fundamental physical quantities are called "Fundamental units".
Ex: - Meter, Kilogram, Second etc

4) Express unified atomic mass unit in Kg?
A) 1 unified atomic mass unit = 1 amu = $\frac{1}{12}$ of the mass of carbon 12 atom. 1 amu = 1.66×10^{-27} Kg.

5) What is dimensional analysis?
A) The analysis in which a physical quantity is represented as mathematical powers of fundamental physical quantities is called the dimensional analysis
Ex: - [Force] = mLT^{-2}

6) The velocity of a body is given by V = At^2 + Bt + C if V and t are expressed in SI, what are the units of A, B and C ?
A) Here V = At^2 + Bt + C according to principle of Homogeneity
[V] = [At^2] = [Bt] = [C]
[V] = [At^2] ⇒ LT^{-1}
LT^{-1} = [A].T^2 ⇒ [A] = LT^{-3}
So, unit of A is ms^{-3} similarly
And [V] = [C] ⇒ [C] = LT^{-1} so unit of C is ms^{-1}

7) State the number of significant figures in the following
a) 6729 b) 0.024 c) 0.08240 d) 6.032 e) 4.57 x 10^8
A) a) 6729 contains four significant figures
b) 0.024 contains only two significant figures
c) 0.08240 contains four significant figures
d) 6.032 contains four significant figures
e) 4.57 x 10^8 contains three significant figures

8) How can systematic errors be minimized or eliminated?
A) By improving experimental techniques, selecting better instruments

9) The error in measurement of radius of a sphere is 1% What is the error in the measurement of volume?
A) Given
Volume of sphere
(v) = $\frac{4}{3}\pi r^3$ i.e $v \propto r^3$

$\Rightarrow \frac{\Delta v}{v} = 3\left(\frac{\Delta r}{r}\right)$

$\therefore \frac{\Delta v}{v}\times100 = 3\left(\frac{\Delta r}{r}\times100\right)$

$\Rightarrow \frac{\Delta v}{v}\times100 = 3(1\%)$

$\Rightarrow \frac{\Delta v}{v}\times100 = 3\%$

10) The parentage error in the mass and speed are 2% and 3% respectively. What is the maximum error in kinetic energy calculate using these quantities.
A) Given:-
$\frac{\Delta m}{m}\times100 = 2\%$
$\frac{\Delta v}{v}\times100 = 3\%$
But K.E = $\frac{1}{2}mv^2$
i.e, K.E $\alpha\ mv^2$
$\Rightarrow \frac{\Delta KE}{KE}\times100$
$\Rightarrow \frac{\Delta m}{m}\times100 + 2\frac{\Delta v}{v}\times100$

3. MOTION IN A STRAIGHT LINE

1) The states of motion are relative explain?
A) Motion is relative a person standing in a moving bus is at rest with respect to bus and is in motion with respect to observer.

2) How is the average velocity different from instantaneous velocity?
A) Average velocity is defined as the ratio of total displacement to the total time.
Velocity of a particle at a particular instant of time is known as instantaneous velocity.
Incase of uniform motion instantaneous velocity = average velocity

3) Give an example where the velocity of an object is zero but the acceleration is not zero?
A) For a body vertically projected, it reaches maximum height velocity v = 0, acceleration due to gravity 'g' acts on it.

4) A vehicle travels half the distance 'L' with speed v_1 and the other half with speed v_2 . what is the average velocity?
A) Average speed = $\frac{Total\ distance}{Total\ time}$

$s_1 = \frac{L}{2}; t_1 = \frac{L}{2v_1}$

$s_2 = \frac{L}{2}; t_2 = \frac{L}{2v_2}$

(v) = $\frac{\frac{L}{2}+\frac{L}{2}}{\frac{L}{2v_1}+\frac{L}{2v_2}} = \frac{\frac{2L}{2}}{\frac{L}{2}\left[\frac{1}{v_1}+\frac{1}{v_2}\right]}$

$[v] = \frac{2}{\left[\frac{v_1+v_2}{v_1v_2}\right]}$

$\boxed{[v] = \frac{2v_1v_2}{v_1+v_2}}$


4. MOTION IN A PLANE

1) The vertical component of a vector is equal to its horizontal component. What is the angle made by the vector with x-axis?
A) Let the vector is $\bar{A}$
Vertical component of $\bar{A}$ = A sinθ
Horizontal component of $\bar{A}$ = A cosθ
When θ is the angle with x -axis
Given A sinθ = A cos θ
$\Rightarrow \frac{sin\ \theta}{cos\theta} = 1 \Rightarrow Tan\theta = 1$
$\therefore \boxed{\theta = 45}$

2) A vector $\bar{v}$ makes an angle with the horizontal the vector is rotated through an angle α. Does this rotation change the vector $\bar{v}$?
A) Magnitude remains constant direction changes for any value of α other than 2Tv, 4Tv, 6Tv......

3) Two forces of magnitude 3 units and 5 units acts at 60° with each other what is the magnitude of their resultant?
A) Given $|P| = 3\ |\bar{Q}| = 5, Q = 60^o$
Magnitude of resultant
R = $\sqrt{P^2 + Q^2 + 2PQ\ cos\theta}$
R = $\sqrt{3^2 + 5^2 + 2.3.5\ cos60}$
R = ≠ units

4) $\bar{A} = i + j$ what is the angle between the vectors and x - axis
A) $\bar{A} = i + j$
If α is the angle made with x - axis



Tanα = $\frac{AY}{AX}$ = 1 $\boxed{\alpha = 45^o}$

5) If $\bar{P} = 2i + 4j + 14K$ and $\bar{Q} = 4i + 4j + 10K$. Find the magnitude of $\bar{P} + \bar{Q}$?
A) $\bar{P} + \bar{Q} = (Q + 4)i + (4 + 4)j + (10 + 14)K$
$\bar{P} + \bar{Q} = 6i + 8j + 24K$
Magnitude of P + Q = $|\bar{P} + \bar{Q}|$
= $\sqrt{36 + 64 + 576}$
= $\sqrt{676}$
= 26 units

6) Can vector of magnitude zero have non zero components?
A) A vector of magnitude zero cannot have non zero components magnitude of a vector is,
If $\bar{a} = axi + ayj + az\bar{K}$ then its magnitude is
$a = \sqrt{a^2x + a^2y + a^2z}$ Here $a = 0$ only when $ax = 0, ay = 0, az = 0$

7) What is the acceleration of a projectile at the top of its trajectory ?
A) Acceleration of a projectile at the top of its trajectory is equal to acceleration due to gravity (g) .

8) When two right angled vectors of magnitude 7 units and 24 units combine, what is the magnitude of their resultant?
A) Let $|\bar{P}| = 7$ $|\bar{Q}| = 24$
Given , angle between $\bar{P}\ and\ \bar{Q},\ \theta = 90^o$
Magnitude of their resultant,
R = $\sqrt{P^2 + Q^2 + 2PQcos\theta}$
R = $\sqrt{7^2 + 24^2 + 2\cdot7\cdot24cos90^0}$

R = $\sqrt{625}$
R = 25 units

చొప్పదండి
ntnews.com ntkarimnagar.com

సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బొడిగ శోభ
- ఆర్ఎంపీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు

రామడుగు: సమైక్య రాష్ట్రంలో ఆదరణ కోల్పోయిన సంఘాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొడిగ శోభ పేర్కొన్నారు. రామడుగు మండల ఆర్ఎంపీల సంఘం భవన నిర్మాణానికి సీడీపీ నిధులు రూ.5 లక్షలు మంజూరు చేశారు. శుక్రవారం గంగాధరలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నిధుల మంజూరు పత్రాన్ని సంఘం నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండల ఆర్ఎంపీ సంఘం నాయకులు భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని తమ దృష్టికి తీసుకురావడంతో రూ.5 లక్షలు మంజూరు చేశానని తెలిపారు. స్థానికంగా ఉంటూ అభివృద్ధికి కృషి చేస్తున్నాని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గాలన్న, ఆర్ఎంపీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



రామడుగు: నిధుల మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బొడిగ శోభ

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గంగాధర: మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన లంకదాసరి నర్సమ్మకు రూ.12వేలు, దాది ప్రభాకర్‌కు రూ.10వేలు సీఎంఆర్ఎఫ్ కింద ఆర్థిక సాయం మంజూరు కాగా శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే బొడిగ శోభ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గాలన్న, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎండీ నజీర్‌హుస్సేన్, టీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్‌హుస్సేన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గడ్డం స్వామి, కంకణాల రవీందర్‌రెడ్డి, మాల చంద్రయ్య, బెజ్జంకి కళ్యాణ్, సుందగిరి చంద్రబాబు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.



గంగాధర: చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

గంగాధర రూరల్: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు తేవాలని ఎస్సీ వెల్ఫేర్ డిపార్టుమెంట్ డిప్యూటీ డైరెక్టర్ యాదయ్య విద్యార్థులకు సూచించారు. మండలంలోని ఒద్యారం ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. పాఠ్యాంశాల వారిగా విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి ప్రగతిని పరిశీలించారు. ఉపాధ్యాయుల నుంచి మెలకువలు నేర్చుకొని ఉన్నత విద్యావంతులు కావాలని సూచించారు. ఆయన వెంట ఎల్ఈపీ పరిశీలకుడు అబ్దుల్ బాసిత్, ఉపాధ్యాయులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ యాదయ్య

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



ఎమ్మెల్యే బొడిగ శోభ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న యువకులు

రామడుగు: మండలంలోని పందికుంట గ్రామంలో శుక్రవారం యువకులు ఎమ్మెల్యే బొడిగ శోభ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గంగాధర మండలం కురిక్యాల నుంచి ఆదర్శపాఠశాల మీదుగా పందికుంట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.2.77 కోట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే బొడిగ శోభకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కటుకం రవీందర్, వార్డు సభ్యుడు గంగాధర్, నాయకులుం రాజిరెడ్డి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభ్యసనాభివృద్ధి పరీక్ష

గంగాధర: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అభ్యసనాభివృద్ధి పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. గత రెండు నెలలుగా చదవడం, రాయడం, అంకగణితంపై విద్యార్థులకు క్షేత్రస్థాయిలో తర్ఫీదునిచ్చి ఉపాధ్యాయులు ఈ పరీక్షలు నిర్వహించినట్లు పర్యవేక్షకురాలు కవిత తెలిపారు. కార్యక్రమంలో పరీక్షల ఛీఫ్ సూపరిండెంట్ రఘురాం, ఉపాధ్యాయులు దయాకర్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మూడు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు అభ్యసనాభివృద్ధి పరీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, నర్సింహారెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రేమలత, జలజ, రవీందర్, శ్రీనివాస్, లక్ష్మణ్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యేరాక

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించడానికి శనివారం ఎమ్మెల్యే బొడిగ శోభ రానున్నారని ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మంద నర్సయ్య తెలిపారు. గుమ్లాపూర్, మంగళపల్లిలో సీసీ రోడ్లు, గుమ్లాపూర్‌లో సమ్మక్క-సారలమ్మ స్వాగత తోరణం ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరవుతున్నందున పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

గాలికుంటు టీకాలు

రామడుగు: మండలంలోని రామచంద్రాపూర్, చిప్పకుర్తి గ్రామాల్లో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. రామచంద్రాపూర్‌లో 65, చిప్పకుర్తిలో 2019 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు రేపు

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండల కేంద్రంలోని వీణాధరి పాఠశాలలో వోఫా ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గంలోని ఆరు మండలాల విశ్వబ్రాహ్మణ కులస్థులకు చెందిన పదో తరగతి విద్యార్థులకు పాటల పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నామని వోఫా నాయకులు శంకర్‌స్వామి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఉదయం 10 గంటలలోపు వీణాధరి పాఠశాలకు చేరుకోవాలని సూచించారు.

పందిరి సాగుతో అధిక లాభాలు

■ డీఆర్డీవో వెంకటేశ్వర్‌రావు

రామడుగు: ఉపాధి హామీ పథకం కింద రైతులు సాగు చేస్తున్న పందిరి కూరగాయల సాగుతో అధిక లాభాలున్నాయని డీఆర్డీవో వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. మండలంలోని వెలిచాల ఉప్పుల తిరుపతి అనే రైతు సాగు చేస్తున్న పందిరి కూరగాయల సాగును శుక్రవారం సందర్శించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి కింద తీగజాతి కూరగాయలు సాగు చేసుకోవచ్చన్నారు. ఇందుకు 80 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఐదు ఎకరాల్లోపు భూమి ఉన్న చిన్నసన్నకారు రైతుల్లో ముందుకు వచ్చిన వారికి గుంతలు తవ్వడంతో మొదలుకొని స్తంభాలు పాతడం, తీగలతో పందిరి అల్లడం వంటి పనులను కూలీలతో చేయిస్తున్నామని తెలిపారు. మొత్తం యూనిట్ విలువ లక్ష 12వేలు కాగా అర్హులైన రైతులకు యూనిట్ మంజూరు కాగానే కూలీలతో రైతు చెందిన 20 గుంటల విస్తీర్ణంలో 100 గుంతలు తవ్విస్తామనీ, ఇందుకు గాను ఉపాధి హామీ నిధులు రూ. 19,400, పందిరి ఏ ర్పాటు చేయడానికి అవసరమైన 100 స్తంభాల్లో 13 ఈజీఎస్ నుంచి, 62 ఐకేపీ సెర్ప్ నుంచి అందజేస్తుండగా, మరో 25 రైతు కొనుగోలు చేసుకోవాలనీ, స్తంభం ఒకటికి విలువ రూ.370 కాగా ఈజీఎస్ నుంచి రూ.4810,ఐకేపీ సెర్ప్ నుంచి రూ. 22,940 మంజూరు చేస్తుండగా 9,250 రూపాయలు రైతు భరించుకోవాలనీ, పందిరి వేయడానికి అవసరమైన తీగ కొనుగోలు చేయడానికి ఉపాధి హామీ నిధులు రూ.5400 మంజూరు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆసక్తి చూపించే రైతులకు ఉపాధి హామీలో ఒక ఎకరంలో మలబారీ తోటలు పెంచేందుకు అవకాశం ఇస్తున్నామనీ, ఇందుకోసం మూడేళ్లలో లక్షా 79 వేలు మంజూరు చేస్తామనీ, పట్టు పురుగుల పెంపకం కోసం షెడ్డు నిర్మాణం చేయడానికి లక్షా 50 వేలు ఇస్తామని, ఇందులో రూ.లక్ష రాయితీ ఉండగా మిగతాది రైతులు భరించుకోవాలని తెలిపారు. వీటితో పాటు పండ్ల తోటల పెంపకం, నాడెపు కంపోస్టు పిట్, ఫారం పాండుల నిర్మాణం కోసం అవకాశం ఇస్తున్నామని తెలిపారు. రైతులు ఉపాధి హామీలో కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని లబ్ధిపొందాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో రాధారాణి, ఏపీడీ మంజులదేవి, సర్పంచ్ వీర్ల నర్సింగరావు, ఏపీవో చంద్రశేఖర్, క్షేత్రసహాయకుడు ఉన్నారు.



పందిరి కూరగాయల సాగును పరిశీలిస్తున్న డీఆర్డీవో వెంకటేశ్వర్‌రావు

ఊపందుకున్న ప్రచారం

గంగాధర రూరల్: మండలంలోని ఆచంపల్లి ఎంపీటీసీ స్థానానికి ఈ నెల 11న ఎన్నికలు జరుగుతుండగా శుక్రవారం ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇక్కడ ఐదుగురు అభ్యర్థులు బరిలో ఉండగా పోటీ రసవత్తరంగా సాగే అవకాశం ఉంది. ఒద్యారం గ్రామంలో టీఆర్ఎస్ అభ్యర్థి పర్నె రాంరెడ్డి తరపున మండలంలోని ముఖ్య నాయకులు ప్రచారం చేశారు. ఇక్కడి ఎంపీటీసీగా ఉన్న సత్యాజీ జనార్దన్‌రావు మృతి చెందడంతో అదే పార్టీకి చెందిన అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం సాగుతోంది. ప్రచారంలో ఎంపీపీ దూలం బాలాగౌడ్, సర్పంచులు గంగాధర శంకర్, చింతల మల్లేశం, నాయకులు ఆకుల మధుసూదన్, ఉప్పుల గంగాధర్, పుల్కం నర్సయ్య, కంకణాల రాజ్‌గోపాల్‌రెడ్డి, కర్ర విద్యాసాగర్‌రెడ్డి, నాగారపు సత్యనారాయణ, గుండ శంకర్, గంగాధర కనకయ్య, పోచయ్య ఉన్నారు.



గంగాధరరూరల్: ప్రచారం చేస్తున్న టీఆర్ఎస్ అభ్యర్థి రాంరెడ్డి

సంకష్టహర చతుర్థి పూజలు

కరీంనగర్ రూరల్: మండలంలోని నగునూర్ గ్రామంలోని దుర్గాభవానీ ఆలయంలో శుక్రవారం సంకష్టహర చతుర్థి పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ఆస్థాన వేదశాస్త్ర పండితులు పురాణం మహేశ్వరశర్మ ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి దేవతమూర్తులకు పంచామృతాలతో అభిషేకం, గణపతి సహస్ర నామ అర్చన చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వంగల లక్ష్మణ్, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం నాయకుల రాస్తారోకో

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మహారాష్ట్రలోని భీం కొరేగాంలో దళితులపై చేసిన దాడులను నిరసిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొత్తూరి మహేశ్, పెద్దెల్లి శ్రీనివాస్, క్రాంతి, రత్నం, మధు, లక్ష్మణ్, శ్రీకర్, తిరుపతి, ప్రశాంత్, సదానందం, అనిల్, కార్తీక్, విశ్వాస్, నందు, భీంరాజ్, అశోక్, నరేశ్, చింటు, కుమార్, శ్రీనివాస్, నవీన్, హరీశ్, రాజేందర్, సాయికృష్ణ, నాగరాజు, కళ్యాణ్, బాబు, సోనూ, సాయి, చందు, మహేశ్, దయాకర్, సన్ని, నర్సింగం, ప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ప్రశాంతంగా అభ్యసనాభివృద్ధి పరీక్ష

మానకొండూర్: మండలంలోని 58 ప్రభుత్వ పాఠశాలల్లో 3 నుంచి 9 తరగతి విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన ఎక్స్‌టర్నల్ (అభ్యసనాభివృద్ధి) పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాలలో విద్యార్థులకు చదవడం, రాయడం, లెక్కలు చేయడంపై అభ్యసనాభివృద్ధిని పరీక్షించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ పరీక్ష నిర్వహించామని మండల విద్యాధికారి మధుసూదనాచారి తెలిపారు.

అభివృద్ధి పనులపై చర్చలు... తీర్మానాలు

శంకరపట్నం: మండలంలోని కరీంపేట్, అంబాల్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ, తాగునీరు, విద్యుద్దీపాలు, పలు అంశాలపై చర్చించారు. పాలకవర్గ సభ్యులు పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు చేశారు. సర్పంచులు గాజుల లక్ష్మి, సుంక రమేశ్, ఎంపీటీసీ గోపి విజయ, ఉపసర్పంచులు అనంతరెడ్డి, మల్లేశం, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, వీసీఓలు పాల్గొన్నారు.



శంకరపట్నం: అంబాల్‌పూర్‌లో మాట్లాడుతున్న సర్పంచ్ గాజుల లక్ష్మి

చిగురుమామిడి: మండలంలోని రేకొండ, కొండాపూర్, ములుకనూర్ గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మామిడి అంజయ్య, పెద్దపల్లి సరోజన, మకుటం రాజయ్య మాట్లాడుతూ, గ్రామంలో తాగునీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మరుగుదొడ్ల వినియోగం, గ్రామాభివృద్ధి ప్రణాళికపై మాట్లాడారు. ఇంటింటా సకాలంలో పన్నులు చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు కిరణ్‌కుమార్, వెంకటరమణారెడ్డి, యశోద, ఎంపీటీసీ రుకాల కొండయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ దుద్దెల లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ తమ్మిశెట్టి ప్రవీణ్, వార్డు సభ్యుడు కుమారస్వామి పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్: మండలంలోని ముంజంపల్లిలో శుక్రవారం సర్పంచ్ నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో మౌళిక వసతుల కల్పన కోసం గ్రామస్తులతో చర్చించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొత్తకొండ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు నాగపూరి మల్లేశం, కుక్క శ్రీనివాస్, ఒడ్నాల ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్, వీసీఓలు, ఆశవర్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్వే నంబర్లు గ్రామంలోనే ఉండాలి

కరీంనగర్ రూరల్: ఆరెపల్లి గ్రామంలోని సర్వే నంబర్లు గ్రామపంచాయతీ పరిధిలోనే ఉండాలని గ్రామసభ తీర్మానం చేసింది. శుక్రవారం మండలంలోని ఆరెపల్లిలో సర్పంచ్ భేతి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తుల బాలయ్య మాట్లాడుతూ, ఆరెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ని సర్వే నంబర్ 102 నుంచి 107 వరకు ఉన్న స్థలాలను తీగలగుట్టపల్లిలోకి మార్చు చేశారనీ, వాటిని వెంటనే రద్దు చేసి ఆరెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోకి వచ్చే విధంగా పహణీల్లో మార్పు చేయాలని తీర్మానం చేశారు. గ్రామంలోని పలు అభివృద్ధి పనులపై చర్చించా రు. శ్మశాన వాటిక స్థలం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నర్సయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్, బత్తిని రమేశ్‌గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

శంకరపట్నం: కేశవపట్నంకు చెందిన గుర్రం మచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మొలంగూర్‌కు చెందిన చీకట్ల కుమారస్వామి ఆత్మహత్య చేసుకోగా శుక్రవారం ఇరువురు కుటుంబాలను మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ పరామర్శించారు. వారి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు చొడమల్ల వీరస్వామి, ఎంపీటీసీ వావిలాల రాజు, బండారి తిరుపతి, రావి సతీశ్, గట్టు తిరుపతి, బొంగోని తిరుపతి, గాజుల శ్రీనివాస్, బొంగోని శ్రీనివాస్, చీకట్ల కుమారస్వామి తదితరులు ఉన్నారు.



మొలంగూర్‌లో కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

విరాళం అందజేత

మానకొండూర్ రూరల్: మండలంలోని ముంజంపల్లిలో శుక్రవారం మానకొండూర్ సీఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ మాట్లాడుతూ, సీసీ కెమెరాల అవశ్యకతను గ్రామస్తులకు వివరించారు. మాజీ సర్పంచ్ బత్తిని భూమయ్య జ్ఞాపకార్థం కుమారుడు బత్తిని నర్సయ్య రూ.5 వేలు విరాళం అందజేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామస్తులు సహకరించాలని సీఐ కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందగిరి రవీంద్రాచారి, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రామంచ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యాళ్ల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఐకి శుభాకాంక్షలు

మానకొండూర్: మానకొండూర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన బిల్లా కోటేశ్వర్‌ను టీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లగల్ల నగేశ్, రంగపేట ఉపసర్పంచ్ గోపు ఈశ్వర్‌రెడ్డి, నాయకులు మార్కొండ రమేశ్ పటేల్, దాసారం తిరుపతి, కోరుకంటి రాజు, తదితరులు ఉన్నారు.



సీఐకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

గన్నేరువరం రూరల్: మండలంలోని ఖాసీంపేట గ్రామ పంచాయతీ ఆవరణలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచ్ ఎలేటి చంద్రారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్వాల కోటి, ఉపసర్పంచ్ సందవేని తిరుపతి, ఎస్ఎసీసీ చైర్మన్ ఐలయ్య, వార్డు సభ్యులు దుర్గయ్య, రాధ, కనకవ్వ, రాజవ్వ, లచ్చవ్వ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న గ్రామ పంచాయతీ పాలక వర్గం

బియ్యం అందజేత

గంగాధర రూరల్: గంగాధరలోని టీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు తాళ్ల సురేశ్ నానమ్మ గత వారం మృతి చెందింది. ఎమ్మెల్యే బొడిగ శోభ పంపించిన 50 బియ్యంను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ నజీర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కాగా సహృదయంతో బియ్యం అందజేసిన ఎమ్మెల్యే బొడిగ శోభకు సురేశ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్ ,పర్శరాములు, తాళ్ల వేణు, తాళ్ల శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.



బియ్యం అందజేస్తున్న ఏఎంసీ వైస్‌చైర్మన్ నజీర్

చలో.. ఖేలో!



వివిధ విభాగాల్లో ఎంపికైన క్రీడాకారులు

రెజ్లింగ్ : బీ నవ్య, లక్ష్మీ ప్రసన్న, శ్రీవాణి, రమ్య, ఆర్ మహేశ్, బీ రాజేశ్వరి (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), బీ చంద్రమౌళి, ఎస్ పవన్ (సాహితీ జూనియర్ కళాశాల).
బాస్కెట్‌బాల్ : ఏ జయంతి, ఎస్ వైష్ణవి, జీ సంధ్య (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్),
జూడో : టీ మహేశ్ (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), **బాక్సింగ్ :** ఎస్ రస్వంతి (పారమిత హైస్కూల్).

శిబిరానికి ఎంపికవుతా



ఖేలో ఇండియాతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ రానున్నది. మొదటిసారే అర్హత పోటీలకు కరీంనగర్ నుంచి 13 మంది క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణం. అందులో 8 మంది రెజ్లింగ్‌కు చెందిన వారే ఉండడం సంతోషంగా ఉంది. శిబిరంలో చోటే లక్ష్యంగా సాధన చేస్తున్నా. ఎంపిక వుతాననే నమ్మకం ఉంది.

- బీ రాజేశ్వరి, జాతీయ క్రీడాకారిణి

కోచ్‌ల తోడ్పాటుతోనే..



కోచ్‌ల తోడ్పాడుతోనే ఖేలో ఇండియా అర్హత పోటీలకు ఎంపికయ్యాం. ప్రతిరోజూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. అందువల్లనే ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ పోటీల్లో ప్రతిభ చాటి ఖేలో ఇండియాకు అర్హత సాధించారు. ఇప్పుడు మరింత ఎక్కువ సమయం కేటాయించి శిక్షణ ఇస్తున్నారు. పోటీల్లో రాణిస్తామనే నమ్మకం ఉన్నది.

- నవ్య, జాతీయ క్రీడాకారిణి

ఆశయంతో సాధన చేస్తున్నా



పదో తరగతి పూర్తి కావడంతో క్రీడా పాఠశాలలో శిక్షణ తీసుకోవడం ఇబ్బందిగా మారింది. అయినా క్రీడలపై ఉన్న ఆసక్తితో బీసీ హాస్టల్‌లో ఉంటూ అంబేద్కర్ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. కోచ్ అశోక్ సార్ బాగా శిక్షణ ఇస్తున్నారు. శిబిరంలో చోటు సంపాదించడమే ఆశయంగా సాధన చేస్తున్నా.

- ఎస్ పవన్, జాతీయ క్రీడాకారుడు

గర్వంగా ఉన్నది..



ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక కావడం గర్వంగా ఉంది. ప్రైవేట్ కళాశాలలో చదువుకుంటూనే స్టేడియంలో ఇచ్చే ప్రత్యేక శిక్షణలో పాల్గొంటున్నా. క్రీడా పాఠశాలలోనే డిగ్రీ వరకు అనుమతి లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుంది.

- చంద్రమౌళి, జాతీయ క్రీడాకారుడు

కరీంనగర్ స్పోర్ట్స్ : ఒలింపిక్‌లో పతకాల సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు కరీంనగర్ క్రీడాకారులు ఎంపికై సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 71 మందిలో కరీంనగర్ క్రీడాపాఠశాలకు చెందినవారే 12 మంది ఉండడం విశేషం. వీరితో పాటు నగరంలోని పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థిని పాల్గొననున్నది.

ఎంపిక విధానం

దేశవ్యాప్తంగా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో టాప్-8 విభాగంలో నిలిచిన వారిని గుర్తించి అర్హత పోటీలకు ఎంపిక చేస్తారు. ఢిల్లీలో ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు అర్హత పోటీలకు ఎంపికైన వారి మధ్య పోటీలు నిర్వహించి, ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక చేయనున్నారు. ఈ శిబిరానికి ఎంపికైన క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుంది. అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. వారికి ప్రోత్సాహకంగా ప్రతీ ఏడాది రూ.5 లక్షల స్కాలర్‌షిప్ అందజేస్తారు.

ఎంపికైనవారికి ప్రత్యేక శిక్షణ

ఖేల్ ఇండియా ఎంపిక పోటీలకు జిల్లా నుంచి అర్హత సాధించిన వారిలో 8 మంది క్రీడాకారులు రెజ్లింగ్ విభాగంలోనే ఉండడంతో స్టేడియం ప్రాంగణంలోని ఇండోర్‌లో వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సీనియర్ రెజ్లింగ్ కోచ్, జిల్లా యువజన క్రీడాశాఖాధికారి జీ అశోక్‌కుమార్ నేతృత్వంలో శిక్షణ ఇస్తున్నారు. అర్హత పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందనీ, ఢిల్లీలో జరిగే శిబిరంలో ప్రతిభ చాటి ఒలింపిక్స్ భారత్‌కు పతకం సాధించడమే లక్ష్యంగా కష్టపడతామని ఎంపికైన క్రీడాకారులు చెబుతున్నారు.

సత్తా చాటుతున్నారు..



కరీంనగర్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఇప్పటికే కొందరు రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. జాతీయ పోటీల్లోనూ రజత, కాంస్య పతకాలు గెలుపొందారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో అన్ని సౌకర్యాలు అందుతుండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 71 మంది ఎంపికకాగా, జిల్లాకు చెందిన వారే 13 మంది ఉండటం గర్వకారణం.

- జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి, సీనియర్ రెజ్లింగ్ కోచ్ అశోక్‌కుమార్


కఠోర శిక్షణ తీసుకుంటున్నా




ఖేలో ఇండియా అర్హత పోటీల శిబిరానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయిలో నాలుగు బంగారు పతకాలు, జాతీయ స్థాయిలో రెండు కాంస్య పతకాలు సాధించా. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో శిబిరానికి ఎంపికయ్యా. శిబిరానికి ఎంపికయ్యేందుకు కఠోర శిక్షణ తీసుకుంటున్నా.

- శ్రీవాణి, జాతీయస్థాయి రెజ్లింగ్ క్రీడాకారిణి

- 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు జిల్లా మెరికలు
- జిల్లా నుంచి అత్యధికంగా 13 మంది ఎంపిక
- శిబిరంలో సత్తా చాటేందుకు కఠోర సాధన
- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ
- ఎంపికైతే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్



నేతన్నకు మెళకువలు



- పోటీ మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణ
- ఉపాధితో పాటు సూచనలు, సలహాలు
- ప్రభుత్వ ప్రోత్సాహంపై కార్మికుల్లో హర్షం

చతికిలబడిన నేతన్నకు స్వరాష్ట్రంలో భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం వృత్తిలో మెళకువలు తెలుసుకునేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నది. పాతకాలానికి స్వస్తి పలికి పోటీ మార్కెట్‌ను తట్టుకునేలా తీర్చిదిద్దుతున్నది. రాజన్నసిరిసిల్ల జిల్లాలో వేములవాడను క్లస్టర్‌గా ఏర్పాటుచేసి, ఆరు సంఘాల్లోని నేతన్నలకు 18 రోజులుగా నిపుణలైన శిక్షకుల ద్వారా వేములవాడ చేనేత సహకార సంఘంలో శిక్షణ ఇచ్చింది. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో నేత కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

- వేములవాడ, నమస్తే తెలంగాణ

రాజన్నసిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, మామిడిపల్లి, హన్మాజిపేట, సిరిసిల్లలోని మహేశ్వర, మార్కండేయ, జగదాంబతో కలిపి 6 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో 324 మంది నేత కార్మికులు ఉండగా ఇప్పటికే దాదాపు 280 మందికి పైగా ప్రభుత్వం జియో ట్యాగింగ్ కూడా చేసింది. ఇందులో వేములవాడ చేనేత సహకార సంఘం ఏడాదికి రూ.కోటికి పైగా వ్యాపారం చేస్తుండగా, మిగితా సంఘాలు దాదాపు రూ.కోటి వరకు వస్త్రాలను తయారుచేసి విక్రయిస్తున్నాయి.

పోటీ మార్కెట్‌కు అనుగుణంగా..

నేతన్నలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారంలో ఒక రోజు అధికారులు, ఉద్యోగులు చేనేత వస్త్రాలను ధరించాలని రాష్ట్ర చేనేత జౌలిశాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. 'చేనేత లక్ష్మి' లాంటి కార్యక్రమాల ద్వారా వస్త్రాల విక్రయాలను ప్రోత్సహిస్తూ వచ్చారు. అయితే ఈ ప్రాంతంలో ఎక్కువగా పాలిస్టర్, తువ్వాలలు, లుంగీలు, బెడ్‌షీట్‌లు మాత్రమే తయారుచేస్తుండగా, పాత పద్ధతిని విడనాడి పోటీ మార్కెట్ తట్టుకునేందుకు మెళకువలు నేర్పిస్తున్నారు. ఇందులో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న లెనిన్, జాడ షర్ట్స్, లేపాక్షి హస్తకళకు సంబంధించిన వస్త్రాలను తయారుచేసేలా శిక్షణ ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్‌లో మారుతున్న విధానాలతో వినియోగదారులను ఆకట్టుకునేలా కొత్త వస్త్రాలను తయారుచేయడమే కాకుండా, ఆదాయం పెంచుకునేలా సూచనలు ఇస్తున్నారు. సాధారణ పాలిస్టర్ వస్త్రానికి రూ.20 వరకు కూలీ గిట్టుబాటు అవుతుండగా, లెనిన్ లాంటి వస్త్రాలను తయారుచేయడం ద్వారా మీటర్‌కు రూ.50 నుంచి రూ.70ల వరకు వచ్చే అవకాశం ఉండడంతో ఆ దిశగా శిక్షణ అందిస్తున్నారు. దీంతో పాటు కొత్త డిజైన్లు వేసే విధానంపైనా ప్రత్యేక డిజైనర్ల ద్వారా తరగతులు నిర్వహిస్తున్నారు. రసాయనాల ద్వారా కాకుండా వ్యాట్, రియాక్ట్, సహజమైన రంగుల ద్వారా డైయింగ్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణతో పాటు ఉపాధి

నేతన్నలకు శిక్షణ ఇస్తూనే పనిదినాల్లో దినసరి వేతనాన్ని చెల్లిస్తున్నారు. ఆరు సంఘాల పరిధిలోని 40 మందికి మొదటి దశలో డైయింగ్, డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చారు. ఇందులో ప్రతి రోజూ రూ.210లు అందించగా, శుక్రవారంతో ఈ శిక్షణ ముగిసింది.

మెళకువలు నేర్పించారు



చేసే పనిలో కొత్తదానాన్ని నేర్పారు. మార్కెట్‌లో వినియోగదారుడు కోరుకునే తీరును వివరిస్తూ శిక్షణలో మెళకువలు అందించారు.

-జీ రాఘవులు, చేనేత కార్మికుడు సిరిసిల్ల

శిక్షణ ఇవ్వడం అభినందనీయం



నేతన్నను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహించడం సంతోషంగా ఉంది. వేతనం ఇస్తూనే శిక్షణ ఇవ్వడం అభినందనీయం.

- కొక్కుల భానుచందర్, చేనేత కార్మికుడు

శిక్షణతో పాటు ఉపాధి



కొత్త పద్ధతులు నేర్పుతూనే పనిదినాల్లో వేతనం కూడా ఇచ్చారు. చేస్తున్న పనిలోనే ఆదాయం గడించేలా శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది.

-లింగయ్య, చేనేత కార్మికుడు వేములవాడ



చేనేత కార్మికులకు డిజైన్‌లలో శిక్షణ ఇస్తున్న నిత్యహర్షిణి

సహజ రంగులతో శిక్షణ ఇచ్చాం



హాని కలిగించని సహజ రంగులతో కొత్త వస్త్రాల తయారీపై శిక్షణ ఇచ్చాం. తక్కువ ధరకు దొరికే రంగుల ద్వారా కలిగే హానిని వివరిస్తూనే నూతన మెళుకువలు అందించాం.

- సత్యనారాయణ, డైయింగ్ శిక్షకుడు

మార్కెట్‌కు అనుగుణంగా ఆవగాహన



చేస్తున్న పనిలోనే పోటీ మార్కెట్‌ను తట్టుకునే విధంగా నేతన్నలకు ఆవగాహన కల్పించాం. వినియోగదారుడు కోరుకునే నూతన డిజైన్లు, మార్కెట్‌లో విక్రయాలు పెంచుకునే విధంగా శిక్షణ ఇచ్చాం.

-సత్యహర్షిణి, డిజైన్ శిక్షకురాలు

మూడేళ్ల పాటు ఇస్తాం



క్లస్టర్ పరిధిలోని నేతన్నలకు మూడేళ్ల పాటు నూతన మెళుకువలు అందిస్తాం. ఆర్థికంగా బలపడేలా తయారుచేస్తాం. ఎక్కువ ఆదాయం వచ్చే వాటి గురించి సూచనలిస్తాం.

-జక్కని భాస్కర్ శిక్షకుడు, క్లస్టర్ ఎగ్జిక్యూటివ్

చలో చలో జల విహారానికి



- కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటింగ్
- ప్రారంభించనున్న మంత్రి ఈటల, చీఫ్‌విప్ కొప్పుల
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30
- త్వరలో 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ



ధర్మపురి, నమస్తేతెలంగాణ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. చారిత్రక ప్రాంతం కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటు శికారు షురూ కానున్నది. ప్రారంభోత్సవానికి మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ హాజరుకానుండగా, అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. 'శాతకర్ణి', 'పులోమావి' పేర్లతో తిరిగే రెండు బోట్లలో 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకైతే రూ.50, పిల్లలకు రూ.30గా ధర నిర్ణయించారు. త్వరలోనే 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ కూడా అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్రంలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాంతంగా గుర్తింపు పొందిన వెల్గటూర్ మండలం కోటిలింగాలలో జలవిహారానికి తరుణం ఆసన్నమైంది. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ చొరవతో ఏర్పాటైన బోట్లతో ఈ ప్రాంతం పర్యాటక శోభను సంతరించుకోబోతున్నది. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు బోట్లను ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు వెల్గటూర్ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తిచేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మూడు బోట్ల విలువ దాదాపు రూ.కోటి ఉంటుందని అధికారులు వివరించారు. ఇక్కడ 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్, లేటెస్ట్ మోడల్ 'క్యాటరిన్ ఫాంటూన్' బోట్లతో పాటు మరో చిన్న అమెరికన్ స్పీడ్‌బోట్ చక్కర్లు కొట్టనున్నాయి. 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్‌కు 'శాతకర్ణి' అని నామకరణం చేయగా, దీర్ఘచతురస్రాకారంలో ఉండే 'క్యాటరిన్‌ఫాన్‌టూన్' బోట్‌కు 'పులోమావి' అని పేరు పెట్టారు. చిన్నసైజులో ఉన్న అమెరికన్ బోట్‌కు ఇంకా ప్రత్యేకంగా పేరు పెట్టలేదు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

శాతకర్ణి బోట్..

డీజిల్ ఇంధనంతో నడిచే శాతకర్ణి బోట్ 'వీ' ఆకారంలో ఉంటుంది. ఇది పురాతన మోడల్ బోట్. ఇందులో 50 మంది పర్యాటకులు గోదావరిలో జాలీట్రిప్ వేయవచ్చు. పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. ఈ ధరలో 15 నిమిషాలపాటు గోదావరిలో బోటు శికారు చేయవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్తగా సందర్శకుల కోసం ఒక్కొక్కరికీ ఒక్కో లైఫ్‌జాకెట్ అందుబాటులో ఉంచారు. సందర్శకులు మక్కువ చూపితే ప్యాకేజీ ధరలో ఈబోట్ కోటిలింగాల నుంచి 16కిలోమీటర్ల దూరాన ఉన్న ఎల్లంపల్లి వరకూ నడుస్తుందని పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. పాతమోడల్‌లో ఉన్న ఈ బోట్ విలువ ఆ సమయంలోనే దాదాపు రూ.50లక్షల వరకు ఉందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌ను కొద్ది రోజులు హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో నడిపించారు. దీంట్లో డ్రైవర్‌తో పాటు ఇద్దరు హెల్పర్లు ఉంటారు. ఈ బోట్ దాదాపు 10అడుగుల ఎత్తు నీటిలోనే నడుస్తుంది. అందుకే దీనిని ప్యాకేజ్ ధరలో ఎల్లంపల్లి వైపు నడిపించేందుకు నిర్ణయించారు.



కోటిలింగాల చరిత్రను చాటేందుకే..



కోటిలింగాల ఘనకీర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకే ఈ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం. శాతవాహనుల తొలిరాజధాని కోటిలింగాల చరిత్ర నలుదిశలా వ్యాపించేలా కృషి చేస్తాం. సీమాంధ్రుల పాలనలో కోటిలింగాల చరిత్ర పూర్తిగా మరుగున పడింది. ప్రస్తుతం ఎల్లంపలి జలాశయం బ్యాక్ వాటర్‌తో ఈ ప్రాంతంలో పుష్కలంగా నీరు చేరి బోటింగ్‌కు సౌకర్యంగా మారింది. పర్యాటకులు ఆహ్లాదకరంగా బోటింగ్ చేసేందుకు ప్రస్తుతం మూడు బోట్లు ఏర్పాటు చేశాం. కొద్ది రోజుల్లో చిల్డ్రన్ పార్క్, డీర్ పార్క్‌ను ఏర్పాటు చేస్తాం. క్షేత్రానికి దేశవ్యాప్త గర్తింపు వచ్చేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

- ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

త్వరలో ధర్మపురి-ఎల్లంపల్లి ప్యాకేజీ

పర్యాటకుల కోసం కోటిలింగాలలో ఏర్పాటు చేసిన శాతకర్ణి, పులోమావి బోట్లను కొద్దిరోజుల్లో ప్యాకేజీ ధర నిర్ణయించి ధర్మపురి- ఎల్లంపల్లి ప్రాజెక్టు మధ్య నడిపిస్తాం. కోటిలింగాలకు వచ్చిన పర్యాటకులు ఇటు ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించుకోవడంతో పాటు అటు ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించవచ్చు. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ చూపి, టూరిజం చైర్మన్ పేర్వారం రాములుతో మాట్లాడి ఈ బోట్ సౌకర్యాన్ని కల్పించారు. రానున్న రోజుల్లో కోటిలింగాలను గొప్ప పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

- జనార్ధన్, పర్యాటకశాఖ ఏజీఎం

పులోమావి బోట్..

పెట్రోల్‌తో నడిచే ఈ క్యాటరిన్‌ఫాన్‌టూన్ బోట్‌లో 35 మంది పర్యటించవచ్చు. ఇది దీర్ఘచతురస్రాకారంలో ఉండే లేటెస్ట్ మోడల్ బోట్. ఇందులో కూడా పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. 15నిమిషాల పాటు గోదావరిలో పర్యటిస్తుంది. ఇందులోనూ లైఫ్‌జాకెట్లను అందుబాటులో ఉంచారు. ఈ బోట్ 8 అడుగుల లోతు ప్రాంతంలో కూడా ప్రయాణిస్తుంది. దీని విలువ దాదాపు రూ.40లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌లో డ్రైవర్, హెల్పర్ ఉంటారు. నీటి లోతు తక్కువ ఉండే ప్రాంతంలో కూడా నడిచే ఈ బోట్‌ను ప్యాకేజీ ధరలో రాయపట్నం, ధర్మపురి వరకూ నడిపిస్తామని అధికారులు తెలిపారు.



అమెరికన్ స్పీడ్ బోట్..



పెట్రోల్‌తో నడిచే అమెరికన్ మోడల్ స్పీడ్‌బోట్‌లో నలుగురు వ్యక్తులకు రూ.350టికెట్ ధర నిర్ణయించారు. ఒక్కరు ప్రయాణించినా అదే ధరగా వసూలు చేస్తారు. శాతకర్ణి, పులోమావి బోట్లు 15నిమిషాల్లో తిరిగే దూరాన్ని ఈ బోట్ కేవలం 6నిమిషాల సమయంలోనే తిరిగివస్తుంది. ఇందులో జాలీట్రిప్ వేసేందుకు యువత ఎక్కువ ఇష్టపడుతుంది. దీని విలువ దాదాపు రూ.10లక్షల దాకా ఉంటుందని అధికారులు వివరించారు.

వివిధ విభాగాల్లో ఎంపికైన క్రీడాకారులు

రెజ్లింగ్ : బీ నవ్య, లక్ష్మీ ప్రసన్న, శ్రీవాణి, రమ్య, ఆర్ మహేశ్, బీ రాజేశ్వరి (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), బీ చంద్రమౌళి, ఎస్ పవన్ (సాహితీ జూనియర్ కళాశాల).
బాస్కెట్‌బాల్ : ఏ జయంతి, ఎస్ వైష్ణవి, జీ సంధ్య (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్),
జూడో : టీ మహేశ్ (స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్), **బాక్సింగ్ :** ఎస్ రస్వంతి (పారమిత హైస్కూల్).



చలో.. ఖేలో!

శిబిరానికి ఎంపికవుతా



ఖేలో ఇండియాతో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ రానున్నది. మొదటిసారే అర్హత పోటీలకు కరీంనగర్ నుంచి 13 మంది క్రీడాకారులు ఎంపిక కావడం గర్వకారణం. అందులో 8 మంది రెజ్లింగ్‌కు చెందిన వారే ఉండడం సంతోషంగా ఉంది. శిబిరంలో చోటే లక్ష్యంగా సాధన చేస్తున్నా. ఎంపికవుతాననే నమ్మకం ఉంది.

- బీ రాజేశ్వరి, జాతీయ క్రీడాకారిణి

కోచ్‌ల తోడ్పాటుతోనే..



కోచ్‌ల తోడ్పాడుతోనే ఖేలో ఇండియా అర్హత పోటీలకు ఎంపికయ్యాం. ప్రతిరోజూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన శిక్షణ ఇస్తున్నారు. అందువల్లనే ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ పోటీల్లో ప్రతిభ చాటి ఖేలో ఇండియాకు అర్హత సాధించారు. ఇప్పుడు మరింత ఎక్కువ సమయం కేటాయించి శిక్షణ ఇస్తున్నారు. పోటీల్లో రాణిస్తామనే నమ్మకం ఉన్నది.

- నవ్య, జాతీయ క్రీడాకారిణి

ఆశయంతో సాధన చేస్తున్నా



పదో తరగతి పూర్తి కావడంతో క్రీడా పాఠశాలలో శిక్షణ తీసుకోవడం ఇబ్బందిగా మారింది. అయినా క్రీడలపై ఉన్న ఆసక్తితో బీసీ హాస్టల్‌లో ఉంటూ అంబేద్కర్ స్టేడియంలో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా. కోచ్ అశోక్ సార్ బాగా శిక్షణ ఇస్తున్నారు. శిబిరంలో చోటు సంపాదించడమే ఆశయంగా సాధన చేస్తున్నా.

- ఎస్ పవన్, జాతీయ క్రీడాకారుడు

గర్వంగా ఉన్నది..



ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక కావడం గర్వంగా ఉంది. ప్రైవేట్ కళాశాలలో చదువుకుంటూనే స్టేడియంలో ఇచ్చే ప్రత్యేక శిక్షణలో పాల్గొంటున్నా. క్రీడా పాఠశాలలోనే డిగ్రీ వరకు అనుమతి లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుంది.

- చంద్రమౌళి, జాతీయ క్రీడాకారుడు

కరీంనగర్ స్పోర్ట్స్ : ఒలింపిక్‌లో పతకాల సాధించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు కరీంనగర్ క్రీడాకారులు ఎంపికై సత్తా చాటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన 71 మందిలో కరీంనగర్ క్రీడాపాఠశాలకు చెందినవారే 12 మంది ఉండడం విశేషం. వీరితో పాటు నగరంలోని పారమిత పాఠశాలకు చెందిన విద్యార్థిని పాల్గొననున్నది.

ఎంపిక విధానం

దేశవ్యాప్తంగా జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో టాప్-8 విభాగంలో నిలిచిన వారిని గుర్తించి అర్హత పోటీలకు ఎంపిక చేస్తారు. ఢిల్లీలో ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 7 వరకు అర్హత పోటీలకు ఎంపికైన వారి మధ్య పోటీలు నిర్వహించి, ఖేలో ఇండియా శిబిరానికి ఎంపిక చేయనున్నారు. ఈ శిబిరానికి ఎంపికైన క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్ ఉంటుంది. అంతర్జాతీయ స్థాయి క్రీడా శిక్షణతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తారు. వారికి ప్రోత్సాహకంగా ప్రతీ ఏడాది రూ.5 లక్షల స్కాలర్‌షిప్ అందజేస్తారు.

ఎంపికైనవారికి ప్రత్యేక శిక్షణ

ఖేల్ ఇండియా ఎంపిక పోటీలకు జిల్లా నుంచి అర్హత సాధించిన వారిలో 8 మంది క్రీడాకారులు రెజ్లింగ్ విభాగంలోనే ఉండడంతో స్టేడియం ప్రాంగణంలోని ఇండోర్‌లో వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సీనియర్ రెజ్లింగ్ కోచ్, జిల్లా యువజన క్రీడాశాఖాధికారి జీ అశోక్‌కుమార్ నేతృత్వంలో శిక్షణ ఇస్తున్నారు. అర్హత పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందనీ, ఢిల్లీలో జరిగే శిబిరంలో ప్రతిభ చాటి ఒలింపిక్స్ భారత్‌కు పతకం సాధించడమే లక్ష్యంగా కష్టపడతామని ఎంపికైన క్రీడాకారులు చెబుతున్నారు.

సత్తా చాటుతున్నారు..



కరీంనగర్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. ఇప్పటికే కొందరు రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. జాతీయ పోటీల్లోనూ రజత, కాంస్య పతకాలు గెలుపొందారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల ప్రోత్సాహంతో అన్ని సౌకర్యాలు అందుతుండడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 71 మంది ఎంపికకాగా, జిల్లాకు చెందిన వారే 13 మంది ఉండటం గర్వకారణం.

- జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి, సీనియర్ రెజ్లింగ్ కోచ్ అశోక్‌కుమార్

కఠోర శిక్షణ తీసుకుంటున్నా




ఖేలో ఇండియా అర్హత పోటీల శిబిరానికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. రెజ్లింగ్‌లో రాష్ట్రస్థాయిలో నాలుగు బంగారు పతకాలు, జాతీయ స్థాయిలో రెండు కాంస్య పతకాలు సాధించా. జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడంతో శిబిరానికి ఎంపికయ్యా. శిబిరానికి ఎంపికయ్యేందుకు కఠోర శిక్షణ తీసుకుంటున్నా.

- శ్రీవాణి, జాతీయస్థాయి రెజ్లింగ్ క్రీడాకారిణి

- 'ఖేలో ఇండియా' అర్హత పోటీలకు జిల్లా మెరికలు
- జిల్లా నుంచి అత్యధికంగా 13 మంది ఎంపిక
- శిబిరంలో సత్తా చాటేందుకు కఠోర సాధన
- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిక్షణ
- ఎంపికైతే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్





నేతన్నకు మెళకువలు

- పోటీ మార్కెట్‌కు అనుగుణంగా శిక్షణ
- ఉపాధితో పాటు సూచనలు, సలహాలు
- ప్రభుత్వ ప్రోత్సాహంపై కార్మికుల్లో హర్షం

చతికిలబడిన నేతన్నకు స్వరాష్ట్రంలో భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం వృత్తిలో మెళకువలు తెలుసుకునేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నది. పాతకాలానికి స్వస్తి పలికి పోటీ మార్కెట్‌ను తట్టుకునేలా తీర్చిదిద్దుతున్నది. రాజన్నసిరిసిల్ల జిల్లాలో వేములవాడను క్లస్టర్‌గా ఏర్పాటుచేసి, ఆరు సంఘాల్లోని నేతన్నలకు 18 రోజులుగా నిపుణులైన శిక్షకుల ద్వారా వేములవాడ చేనేత సహకార సంఘంలో శిక్షణ ఇచ్చింది. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో నేత కార్మికుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

- వేములవాడ, నమస్తే తెలంగాణ

రాజన్నసిరిసిల్ల జిల్లాలోని వేములవాడ, మామిడిపల్లి, హన్మాజిపేట, సిరిసిల్లలోని మహేశ్వర, మార్కండేయ, జగదాంబతో కలిపి 6 చేనేత సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో 324 మంది నేత కార్మికులు ఉండగా ఇప్పటికే దాదాపు 280 మందికి పైగా ప్రభుత్వం జియో ట్యాగింగ్ కూడా చేసింది. ఇందులో వేములవాడ చేనేత సహకార సంఘం ఏడాదికి రూ.కోటికి పైగా వ్యాపారం చేస్తుండగా, మిగితా సంఘాలు దాదాపు రూ.కోటి వరకు వస్త్రాలను తయారుచేసి విక్రయిస్తున్నాయి.

పోటీ మార్కెట్‌కు అనుగుణంగా..

నేతన్నలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వారంలో ఒక రోజు అధికారులు, ఉద్యోగులు చేనేత వస్త్రాలను ధరించాలని రాష్ట్ర చేనేత జౌళిశాఖ మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. 'చేనేత లక్ష్మి' లాంటి కార్యక్రమాల ద్వారా వస్త్రాల విక్రయాలను ప్రోత్సహిస్తూ వచ్చారు. అయితే ఈ ప్రాంతంలో ఎక్కువగా పాలిస్టర్, తువ్వాలలు, లుంగీలు, బెడ్‌షీట్‌లు మాత్రమే తయారుచేస్తుండగా, పాత పద్ధతిని విడనాడి పోటీ మార్కెట్ తట్టుకునేందుకు మెళకువలు నేర్పిస్తున్నారు. ఇందులో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న లెనిన్, జాడ షర్ట్స్, లేపాక్షి హస్తకళకు సంబంధించిన వస్త్రాలను తయారుచేసేలా శిక్షణ ఇస్తున్నారు. ఎప్పటికప్పుడు మార్కెట్‌లో మారుతున్న విధానాలతో వినియోగదారులను ఆకట్టుకునేలా కొత్త వస్త్రాలను తయారుచేయడమే కాకుండా, ఆదాయం పెంచుకునేలా సూచనలు ఇస్తున్నారు. సాధారణ పాలిస్టర్ వస్త్రానికి రూ.20 వరకు కూలీ గిట్టుబాటు అవుతుండగా, లెనిన్ లాంటి వస్త్రాలను తయారుచేయడం ద్వారా మీటర్‌కు రూ.50 నుంచి రూ.70ల వరకు వచ్చే అవకాశం ఉండడంతో ఆ దిశగా శిక్షణ అందిస్తున్నారు. దీంతో పాటు కొత్త డిజైన్లు వేసే విధానంపైనా ప్రత్యేక డిజైనర్ల ద్వారా తరగతులు నిర్వహిస్తున్నారు. రసాయనాల ద్వారా కాకుండా వ్యాట్, రియాక్ట్, సహజమైన రంగుల ద్వారా డైయింగ్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు.

శిక్షణతో పాటు ఉపాధి

నేతన్నలకు శిక్షణ ఇస్తూనే పనిదినాల్లో దినసరి వేతనాన్ని చెల్లిస్తున్నారు. ఆరు సంఘాల పరిధిలోని 40 మందికి మొదటి దశలో డైయింగ్, డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చారు. ఇందులో ప్రతి రోజూ రూ.210లు అందించగా, శుక్రవారంతో ఈ శిక్షణ ముగిసింది.

మెళకువలు నేర్పించారు



చేసే పనిలో కొత్తదానాన్ని నేర్పారు. మార్కెట్‌లో వినియోగదారుడు కోరుకునే తీరును వివరిస్తూ శిక్షణలో మెళకువలు అందించారు.

-జీ రాఘవులు, చేనేత కార్మికుడు సిరిసిల్ల

శిక్షణ ఇవ్వడం అభినందనీయం



నేతన్నను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహించ డం సంతోషంగా ఉంది. వేతనం ఇస్తూనే శిక్షణ ఇవ్వడం అభినందనీయం.

- కొక్కుల భానుచందర్, చేనేత కార్మికుడు

శిక్షణతో పాటు ఉపాధి



కొత్త పద్ధతులు నేర్పుతూనే పనిదినాల్లో వేతనం కూడా ఇచ్చారు. చేస్తున్న పనిలోనే ఆదాయం గడించేలా శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉంది.

-లింగయ్య, చేనేత కార్మికుడు వేములవాడ



చేనేత కార్మికులకు డిజైన్‌లలో శిక్షణ ఇస్తున్న నిత్యహర్షిణి

సహజ రంగులతో శిక్షణ ఇచ్చాం



హాని కలిగించని సహజ రంగులతో కొత్త వస్త్రాల తయారీపై శిక్షణ ఇచ్చాం. తక్కువ ధరకు దొరికే రంగుల ద్వారా కలిగే హానిని వివరిస్తూనే నూతన మెళుకువలు అందించాం.

- సత్యనారాయణ, డైయింగ్ శిక్షకుడు

మార్కెట్‌కు అనుగుణంగా ఆవగాహన



చేస్తున్న పనిలోనే పోటీ మార్కెట్‌ను తట్టుకునే విధంగా నేతన్నలకు ఆవగాహన కల్పించాం. వినియోగదారుడు కోరుకునే నూతన డిజైన్లు, మార్కెట్‌లో విక్రయాలు పెంచుకునే విధంగా శిక్షణ ఇచ్చాం.

-సత్యహర్షిణి, డిజైన్ శిక్షకురాలు

మూడేళ్ల పాటు ఇస్తాం



క్లస్టర్ పరిధిలోని నేతన్నలకు మూడేళ్ల పాటు నూతన మెళుకువలు అందిస్తాం. ఆర్థికంగా బలపడేలా తయారుచేస్తాం. ఎక్కువ ఆదాయం వచ్చే వాటి గురించి సూచనలిస్తాం.

-జక్కని భాస్కర్ శిక్షకుడు, క్లస్టర్ ఎగ్జిక్యూటివ్



చలో చలో జల విహారానికి

- కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటింగ్
- ప్రారంభించనున్న మంత్రి ఈటల, చీఫ్‌విప్ కొప్పుల
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30
- త్వరలో 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ



ధర్మపురి, నమస్తేతెలంగాణ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానేవచ్చింది. చారిత్రక ప్రాంతం కోటిలింగాల వద్ద గోదావరిలో నేటి నుంచి బోటు శికారు షురూ కానున్నది. ప్రారంభోత్సవానికి మంత్రి ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ హాజరుకానుండగా, అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. 'శాతకర్ణి', 'పులోమావి' పేర్లతో తిరిగే రెండు బోట్లలో 15నిమిషాల ప్రయాణానికి పెద్దలకైతే రూ.50, పిల్లలకు రూ.30గా ధర నిర్ణయించారు. త్వరలోనే 'ధర్మపురి-ఎల్లంపల్లి' ప్యాకేజీ కూడా అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

రాష్ట్రంలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాంతంగా గుర్తింపు పొందిన వెల్గటూర్ మండలం కోటిలింగాలలో జలవిహారానికి తరుణం ఆసన్నమైంది. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ చొరవతో ఏర్పాటైన బోట్లతో ఈ ప్రాంతం పర్యాటక శోభను సంతరించుకోబోతున్నది. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు బోట్లను ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు వెల్గటూర్ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తిచేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మూడు బోట్ల విలువ దాదాపు రూ.కోటి ఉంటుందని అధికారులు వివరించారు. ఇక్కడ 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్, లేటెస్ట్ మోడల్ 'క్యాటరిన్ ఫాంటూన్' బోట్లతో పాటు మరో చిన్న అమెరికన్ స్పీడ్‌బోట్ చక్కర్లు కొట్టనున్నాయి. 'వీ' ఆకారంలో ఉండే మెకనైజ్‌డ్ బోట్‌కు 'శాతకర్ణి' అని నామకరణం చేయగా, దీర్ఘచతురస్రాకారంలో ఉండే 'క్యాటరిన్‌ఫాన్‌టూన్' బోట్‌కు 'పులోమావి' అని పేరు పెట్టారు. చిన్నసైజులో ఉన్న అమెరికన్ బోట్‌కు ఇంకా ప్రత్యేకంగా పేరు పెట్టలేదు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ, అధికారులు

శాతకర్ణి బోట్..

డీజిల్ ఇంధనంతో నడిచే శాతకర్ణి బోట్ 'వీ' ఆకారంలో ఉంటుంది. ఇది పురాతన మోడల్ బోట్. ఇందులో 50 మంది పర్యాటకులు గోదావరిలో జాలీట్రిప్ వేయవచ్చు. పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. ఈ ధరలో 15 నిమిషాలపాటు గోదావరిలో బోటు శికారు చేయవచ్చు. ఏదైనా ప్రమాదం జరిగితే ముందస్తు జాగ్రత్తగా సందర్శకుల కోసం ఒక్కొక్కరికీ ఒక్కో లైఫ్‌జాకెట్ అందుబాటులో ఉంచారు. సందర్శకులు మక్కువ చూపితే ప్యాకేజీ ధరలో ఈబోట్ కోటిలింగాల నుంచి 16కిలోమీటర్ల దూరాన ఉన్న ఎల్లంపల్లి వరకూ నడుస్తుందని పర్యాటకశాఖ అధికారులు తెలిపారు. పాతమోడల్‌లో ఉన్న ఈ బోట్ విలువ ఆ సమయంలోనే దాదాపు రూ.50లక్షల వరకు ఉందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌ను కొద్ది రోజులు హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో నడిపించారు. దీంట్లో డ్రైవర్‌తో పాటు ఇద్దరు హెల్పర్లు ఉంటారు. ఈ బోట్ దాదాపు 10అడుగుల ఎత్తు నీటిలోనే నడుస్తుంది. అందుకే దీనిని ప్యాకేజ్ ధరలో ఎల్లంపల్లి వైపు నడిపించేందుకు నిర్ణయించారు.



కోటిలింగాల చరిత్రను చాటేందుకే..



కోటిలింగాల ఘనకీర్తిని భవిష్యత్ తరాలకు అందించేందుకే ఈ క్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సంకల్పించాం. శాతవాహనుల తొలిరాజధాని కోటిలింగాల చరిత్ర నలుదిశలా వ్యాపించేలా కృషి చేస్తాం. సీమాంధ్రుల పాలనలో కోటిలింగాల చరిత్ర పూర్తిగా మరుగున పడింది. ప్రస్తుతం ఎల్లంపలి జలాశయం బ్యాక్ వాటర్‌తో ఈ ప్రాంతంలో పుష్కలంగా నీరు చేరి బోటింగ్‌కు సౌకర్యంగా మారింది. పర్యాటకులు ఆహ్లాదకరంగా బోటింగ్ చేసేందుకు ప్రస్తుతం మూడు బోట్లు ఏర్పాటు చేశాం. కొద్ది రోజుల్లో చిల్డ్రన్ పార్క్, డీర్ పార్క్‌ను ఏర్పాటు చేస్తాం. క్షేత్రానికి దేశవ్యాప్త గర్తింపు వచ్చేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం.

- ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

త్వరలో ధర్మపురి-ఎల్లంపల్లి ప్యాకేజీ

పర్యాటకుల కోసం కోటిలింగాలలో ఏర్పాటు చేసిన శాతకర్ణి, పులోమావి బోట్లను కొద్దిరోజుల్లో ప్యాకేజీ ధర నిర్ణయించి ధర్మపురి- ఎల్లంపల్లి ప్రాజెక్టు మధ్య నడిపిస్తాం. కోటిలింగాలకు వచ్చిన పర్యాటకులు ఇటు ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించుకోవడంతో పాటు అటు ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించవచ్చు. ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ ప్రత్యేక చొరవ చూపి, టూరిజం చైర్మన్ పేర్వారం రాములుతో మాట్లాడి ఈ బోట్ సౌకర్యాన్ని కల్పించారు. రానున్న రోజుల్లో కోటిలింగాలను గొప్ప పర్యాటకప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

- జనార్ధన్, పర్యాటకశాఖ ఏజీఎం

పులోమావి బోట్..

పెట్రోల్‌తో నడిచే ఈ క్యాటరిన్‌ఫాన్‌టూన్ బోట్‌లో 35 మంది పర్యటించవచ్చు. ఇది దీర్ఘచతురస్రాకారంలో ఉండే లేటెస్ట్ మోడల్ బోట్. ఇందులో కూడా పెద్దలకు రూ.50, పిల్లలకు రూ.30 టికెట్ ధర నిర్ణయించారు. 15నిమిషాల పాటు గోదావరిలో పర్యటిస్తుంది. ఇందులోనూ లైఫ్‌జాకెట్లను అందుబాటులో ఉంచారు. ఈ బోట్ 8 అడుగుల లోతు ప్రాంతంలో కూడా ప్రయాణిస్తుంది. దీని విలువ దాదాపు రూ.40లక్షల వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ బోట్‌లో డ్రైవర్, హెల్పర్ ఉంటారు. నీటి లోతు తక్కువ ఉండే ప్రాంతంలో కూడా నడిచే ఈ బోట్‌ను ప్యాకేజీ ధరలో రాయపట్నం, ధర్మపురి వరకూ నడిపిస్తామని అధికారులు తెలిపారు.





అమెరికన్ స్పీడ్ బోట్..

పెట్రోల్‌తో నడిచే అమెరికన్ మోడల్ స్పీడ్‌బోట్‌లో నలుగురు వ్యక్తులకు రూ.350టికెట్ ధర నిర్ణయించారు. ఒక్కరు ప్రయాణించినా అదే ధరగా వసూలు చేస్తారు. శాతకర్ణి, పులోమావి బోట్లు 15నిమిషాల్లో తిరిగే దూరాన్ని ఈ బోట్ కేవలం 6నిమిషాల సమయంలోనే తిరిగివస్తుంది. ఇందులో జాలీట్రిప్ వేసేందుకు యువత ఎక్కువ ఇష్టపడుతుంది. దీని విలువ దాదాపు రూ.10లక్షల దాకా ఉంటుందని అధికారులు వివరించారు.

విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాటుపడాలి

- రాష్ట్ర పరిశీలకులు ఉమామహేశ్వర్
- అభ్యసనాభివృద్ధి అంశాలపై పరిశీలన

సైదాపూర్: విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులు పాటు పడాలని రాష్ట్ర పరిశీలకులు ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థుల అభ్యసనాభివృద్ధి పర్యవేక్షణలో భాగంగా జిల్లా పరిశీలకులు ప్రభాకర్, ఎంఈఓ కేతిరి వెంకటనర్సింహారెడ్డితో కలిసి ఆయన మండలంలోని సోమారం మోడల్ స్కూల్, సోమారం, వెన్నంపల్లి ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని రికార్డులను పరిశీలించారు. మూడో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు నిర్వహిస్తున్న మూల్యాంకనం, సీసీఈ రికార్డులు, విద్యార్థుల నోట్‌బుక్కులను పరిశీలించారు. పరీక్ష ఫలితాలు, సీసీఈ నిర్వహణపై ఉపాధ్యాయుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిర్మలాదేవి, ఫర్హాన, సీఆర్పీలు ఎస్ రమేశ్, బీ రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సైదాపూర్: పాఠశాలను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు


వీణవంక: రికార్డులను పరిశీలిస్తున్న బృందం

వీణవంక: ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో అమలవుతున్న 3ఆర్‌ఎస్, సీసీఈ, స్కూల్ బ్యాగుల బరువుకు సంబంధించిన విషయాలను పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయి మానిటరింగ్ బృందం మండలంలో పర్యటించింది. మండలంలోని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చల్లూరు, ప్రాథమిక పాఠశాల మామిడాలపల్లి, ఘన్ముక్ల, కేజీబీవీని సందర్శించారు. పాఠశాలల్లో అమలవుతున్న వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. సీసీఈ విధానంపై ఉపాధ్యాయుల అభిప్రాయాలు క్రోడీకరించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నారు. రాష్ట్ర స్థాయి బృందం వెంట జిల్లా పరిశీలకులు సురేందర్, మండల విద్యాధికారి అశోక్, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్‌రెడ్డి, శోభారాణి, చంద్రకళ, అశోక్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ముస్లిం నేతల వినతి

హుజూరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రార్థన మందిరంలో చొరబడి మత గ్రంథాలను కాల్చివేసిన వారిని అరెస్టు చేయాలని ఈద్గా, జామ మసీద్ అధ్యక్షుడు ముజాహిద్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. శుక్రవారం హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ మల్లాపూర్ మండల కేంద్రంలోని జామ మసీద్‌లో కొందరు చొరబడి ముస్లింల పవిత్ర గ్రంథాలను కాల్చివేయడం సరికాదన్నారు. దుండగులను శిక్షించాలని పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ముస్లిం నాయకులు మహ్మద్ అబ్దుల్, అజీజ్, మహ్మద్ జాఫర్, రఫీక్ అహ్మద్, అబ్దుల్ ఆఫీజ్, సయ్యద్ అజీమ్, మహ్మద్ హారీఫ్, దస్తగిరి, ఖాజాఅలీ అహ్మద్ తదితరులున్నారు. కాగా ఆర్డీవో అందుబాటులో లేకపోవడంతో అందులో పని చేస్తున్న ఓ ఉద్యోగికి వినతిపత్రం ఇచ్చారు.


వినతిపత్రం సమర్పిస్తున్న ముస్లిం నాయకులు

ముగిసిన అభ్యసనాభివృద్ధి పరీక్షలు


పరీక్షను పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయులు

వీణవంక: ప్రాథమిక అంశాల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఉద్దేశించిన అభ్యసనాభివృద్ధి పరీక్షలు మండలంలో ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం, గణితం విషయాల్లో పరీక్షలు నిర్వహించారు. ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు పరిశీలకులుగా హాజరై పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అంతే కాకుండా విషయాలు, సామర్థ్యాల వారిగా విద్యార్థుల ప్రగతి నివేదికలు రూపొందించారు. తుది పరీక్షలు మండల వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు విష్ణుకుమార్, దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి'

జమ్మికుంట: ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు దొగ్గల భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా ఇప్పటి వరకు బిల్లుపై మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీల ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. వర్గీకరణ చేయకుంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఆదిత్య, ఓంకార్, మహేశ్, శంకర్, హరీశ్, మహేందర్, సంపత్, రాజు, సన్నీ, తదితరులు పాల్గొనగా, స్థానిక బీజేపీ నాయకులకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణ కోసం వినతి పత్రం అందజేశారు.

రెండు గ్రామాల్లో గాలికుంటు నివారణ టీకాలు

సైదాపూర్: మండలంలోని దుద్దనపల్లి, ఎక్లాస్‌పూర్ గ్రామాల్లో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు. పశువైద్యాధికారులు భగీరథి, విజేందర్ ఆధ్వర్యంలో సిబ్బంది పశువులకు టీకాలు వేశారు.

24గంటల విద్యుత్‌పై హర్షం

సైదాపూర్: వ్యవసాయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరా చేయడంపై రైతు సమన్వయ సమితి మండల సభ్యుడు ముత్యాల వీరారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. అర్హులందరూ వాటిని వినియోగించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తయితే హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు.

డ్రమ్ సీడర్‌తో అధిక దిగుబడి


డ్రమ్ సీడర్‌తో వరి సాగును పరిశీలిస్తున్న ఏఈవో సతీశ్, రైతులు

హుజూరాబాద్ రూరల్: డ్రమ్ సీడర్‌తో వరి సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని ఏఈవో సతీశ్‌కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఇప్పల నర్సింగాపూర్ గ్రామంలో డ్రమ్ సీడర్‌తో నేరుగా వరిసాగు చేస్తున్న పొలాన్ని రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటి వరకు సుమారు 250 ఎకరాల్లో డ్రమ్ సీడర్‌తో వరి సాగు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడూరి మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ దండ విక్రమ్ రెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి తిరుపతిరెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పల్లె వీరయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట టీఎంయూ ధర్నా


ఆర్టీసీ డిపో గేటు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న టీఎంయూ నాయకులు

హుజూరాబాద్ రూరల్: తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట శుక్రవారం ఆ సంఘం నాయకులు ఎర్రబ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 పే స్కేల్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మోటారు వాహనాల చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పీఎల్ రావు, కార్యదర్శి ఉపేందర్, డివిజన్ కార్యదర్శి పీఎస్ సింగ్, నాయకులు బద్రయ్య, కిశోర్, ఏకే స్వామి, శ్రీనివాస్, కేసీ పాల్, అబ్రహం, కేఎల్ పీ రెడ్డి, ఆంజనేయులు, రేణుక తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీ పరామర్శ


రెడ్డిపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పొన్నం ప్రభాకర్

వీణవంక: మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలను శుక్రవారం కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధికార ప్రతినిధి తుమ్మేటి సమ్మిరెడ్డి పరామర్శించారు. నర్సింగాపూర్‌లో ప్రముఖ ఇంద్రజాల ప్రదర్శకుడు వైద్యుల సంపత్ రెడ్డి, చల్లూరులో గడ్డం కుమార్, రెడ్డిపల్లిలో పైడిమల్ల పోచయ్య మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే నర్సింగాపూర్‌లో టీడీపీ మండలాధ్యక్షుడు గంగాడి తిరుపతిరెడ్డి మామ చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. నేతల వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు కౌశిక్‌రెడ్డి, కొండాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

అభివృద్ధి ప్రణాళికపై చర్చ


ఆకునూర్ గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తులు

సైదాపూర్: మండలంలోని ఆకునూర్, వెన్నంపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గత తీర్మానాలు, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పన్నుల వసూళ్ళు, ఈజీఎస్ పనులు, గ్రామాభివృద్ధి ప్రణాళికపై చర్చించారు. సర్పంచులు బిల్ల రాజిరెడ్డి, రాయిశెట్టి కోమల, ఈఓపీఆర్‌డీ మహేందర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

హుజూరాబాద్

ntnews.com ntkarimnagar.com

'స్వచ్ఛ పట్టణం'లో భాగస్వాములు కావాలి

- పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్
- 'స్వచ్ఛ సర్వేక్షన్'పై వివిధ వర్గాలకు అవగాహన



నలుబాల వేణుగోపాల్‌కు సైకిల్ బహూకరిస్తున్న చైర్మన్ విజయ్‌కుమార్

హుజూరాబాద్, నమస్తే తెలంగాణ: హుజూరాబాద్‌ను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో కౌన్సిలర్లు, మత పెద్దలు, ఇతర సంఘాలు, వివిధ పార్టీల నాయకులకు స్వచ్ఛ సర్వేక్షన్-18పై అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరుబయట మలవిసర్జన చేయడం మంచిది కాదన్నారు. తడి, పొడి చెత్త బుట్టలను వాడుకొని పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలని కోరారు. అనంతరం బహిరంగ మూత్ర విసర్జన నిర్మూలనలో భాగంగా బస్టాండ్ సమీపంలోని ఖాళీ స్థలంలో వేసిన ముగ్గులను చైర్మన్, కమిషనర్ సమ్మయ్య పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో కంచె ఏర్పాటు చేసి మూత్ర విసర్జన చేయకుండా అరికడుతామన్నారు. కేరళ, గాయత్రి పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కల్పించారు. శనివారం స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మహార్యాలీ కార్యక్రమం ఉంటుందని, మధ్యాహ్నం 2గంటలకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్పన్ తాళ్ళపెల్లి రజిత, కౌన్సిలర్లు అపరాద ముత్యంరాజు, కమలాకర్‌గౌడ్, ప్రతాప్ తిరుమల్‌రెడ్డి, ముక్క రమేష్, శెట్టి శ్రీనివాస్, టీఆర్‌ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, హనుమాన్ దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర్లు, టీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు నవీన్‌కుమార్, సొల్లు బాబు, కొండపాక శ్రీనివాస్, గౌస్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్‌గా 'నలుబాల'

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా నగర పంచాయతీ స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్ నియామకమయ్యారు. ఈ మేరకు నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, కమిషనర్ వెల్దండి సమ్మయ్యలు ప్రకటించారు. ఆయనకు కొత్త సైకిల్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ 20 ఏళ్ల నుంచి ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా పోరాడుతున్నానని, మిగతా చోట్లతో పోల్చుకుంటే హుజూరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకం తక్కువేనన్నారు. పట్టణ పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనర్థాలను వివరిస్తానని చెప్పారు. అక్టోబర్ 2 నాటికి హుజూరాబాద్‌ను స్వచ్ఛ పట్టణంగా మార్చేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. మోటార్ వాహనాలను అవసరమైతే తప్ప బయటికి తీయవద్దనీ, సాధ్యమైనంత వరకు పట్టణంలో చిన్న చిన్న అవసరాల కోసం సైకిళ్లనే వాడాలని సూచించారు.

'పది'లో వందశాతం ఫలితాలు సాధించాలి



పాఠశాలను సందర్శించిన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సయ్యద్ అహ్మద్

సైదాపూర్: రానున్న పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సయ్యద్ అహ్మద్ అన్నారు. మండలంలోని గొడిశాల, రాయికల్, పెర్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులను విషయాల వారిగా ప్రశ్నలు అడిగి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థులపై సబ్జెక్టుల వారిగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయాలన్నారు. ఆయన వెంట హెచ్‌ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జయపాల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

విద్యార్థులు సామాజిక సేవలోనూ ముందుండాలి



మాట్లాడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణాంజనేయ

సైదాపూర్: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో ముందుండాలని సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణాంజనేయ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని మండలంలోని జాగీర్‌పల్లిలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ ద్వారా గ్రామంలో ఉపయోగపడే పనులను చేస్తారనీ, వీరికి గ్రామస్తులు సహకరించాలన్నారు. 11వ తేదీ వరకు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తొంట రవీందర్, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ తొంట ఓదెలు, అధ్యాపకులు రాజిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ లీడర్స్ సమ్మిట్‌కు ఆహ్వానం



డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

వీణవంక: డిజిటల్ లర్నింగ్ మెగాఫైన్-2017కు నిర్వహించిన ఉత్తమ పాఠశాలల సర్వేలో ఎంపికైన ఘన్ముక్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డికి ఈ నెల 12న జరిగే స్కూల్ లీడర్స్ సమ్మిట్‌కు ఆహ్వానం అందింది. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్ హాజరయ్యే ఈ సదస్సులో ప్రస్తుతం విద్యారంగంలోని సమస్యలు, విద్యార్థులకు పూర్తి భద్రతతో కూడిన వాతావరణంలో విద్యనందించడం, తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రిన్సిపాల్స్‌ను సన్మానించనున్నారు.

రంగ స్థల కళాకారులకు రాష్ట్ర స్థాయి అవార్డు



అవార్డును అందుకుంటున్న సుధాకర్‌రెడ్డి

హుజూరాబాద్ రూరల్: పౌరాణిక రంగ స్థల కళాకారులు మండలంలోని జూపాక గ్రామానికి చెందిన కేతిరి సుధాకర్‌రెడ్డి, వరంగల్ రూరల్ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్బాపూర్‌కు చెందిన పోలోజు శంకరాచారి సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. సావిత్రిబాయి పూలే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హన్మకొండలో జరిగిన కార్యక్రమంలో వీరికి అవార్డును ప్రదానం చేశారు. రంగ స్థలంపై పౌరాణిక పాత్రలు వేసి మెప్పించిన వీరి ప్రతిభకు గుర్తింపుగా పురస్కారాలు అందజేసి, శాలువాలతో సత్కరించి అభినందించారు.

మల్బరీ సాగుతో అధిక లాభాలు

హుజూరాబాద్, నమస్తే తెలంగాణ: మల్బరీ పంట సాగుతో అధిక లాభాలు సాధించవచ్చునని జిల్లా ఉద్యానవన అధికారి బండారి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఏడీఏ కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లాలో వెయ్యి ఎకరాలు సాగు చేయడం లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ఈ మేరకు సాగు చేసిన రైతులకు సబ్సిడీ అందిస్తుందన్నారు. ఎకరం సాగు చేసే రైతులకు షెడ్డు నిర్మాణం, ఇతర త్రా పరికరాల కోసం రూ.2లక్షల 50వేలు అందిస్తుందనీ, అలాగే బ్యాంకు నుంచి రుణ సదుపాయాన్ని కల్పించే అవకాశముందని తెలిపారు. ఎకరానికి గరిష్ఠంగా 8పంటలు తీయవచ్చనీ, ప్రతి పంటకు సరాసరి గరిష్ఠంగా రూ.60వేల వరకు వస్తాయని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఉద్యానవన అధికారులను సంప్రదించాలని కోరారు.

రాయితీ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి



పరికరంతో అధికారులు, రైతులు

- ఏడీఏ దామోదర్‌రెడ్డి

హుజూరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ దామోదర్‌రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని ఇప్పల్‌నర్సింగాపూర్ గ్రామంలో గూడూరి మల్లారెడ్డి అనే రైతు పత్తి పొలంలో ష్రెడ్డర్ పరికరంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఈ పరికరాన్ని పత్తి చేనులో వినియోగిస్తే మొక్కలు చిన్న చిన్న ముక్కలుగా మారి భూమిలో సులువుగా కలిసిపోతాయన్నారు. తద్వారా నేలకు పొటాష్, యూరియా సహజంగా లభిస్తుందని తెలిపారు. అలాగే పంటలు సాగు చేసినప్పుడు సేంద్రియ ఎరువులు సులువుగా మొక్కలకు అందుతాయన్నారు. గులాబీ రంగు పురుగును ఈ యంత్రం ద్వారా అరికట్టవచ్చునన్నారు. రూ.లక్షా యాభై వేల విలువ చేసే ఈ పరికరాన్ని ప్రభుత్వం 50వేల సబ్సిడీపై అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఓ సునీల్‌కుమార్, ఏఈఓలు సతీశ్, అనూష, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి తిరుపతిరెడ్డి, రైతులు సదాశివరెడ్డి, పోరెడ్డి కిషన్‌రెడ్డి, వంగల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

హుజూరాబాద్ రూరల్: పట్టణ సమీపంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ జే అనంతరావు మాట్లాడుతూ ఇంట్లో గ్యాస్ లీక్ అయితే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. మంటలు ఎలా ఆర్పుతారో సిబ్బంది చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు స్వామినాథ్, రషీద్, సంధ్య, వై శ్రీనివాస్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారి

'పట్టుదలతో ఏదైనా సాధ్యమే'


హుజూరాబాద్ రూరల్: విద్యార్థులకు క్రమశిక్షణ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని పట్టణంలోని వివేకవర్ధిని పాఠశాల కరస్పాండెంట్ మాడిశెట్టి ప్రసాద్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యను పూర్తి చేసి ఉద్యోగంలో స్థిరపడిన పూర్వ విద్యార్థులతో విజయోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులైన నందికొండ శరత్ చంద్ర, మంచికట్ల వంశీకృష్ణ, మాతూరి హరీశ్, దేవత అభిషేక్‌ను అభినందించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో స్థిరపడాలంటే చిన్నప్పటి నుంచే కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ ప్రసాద్

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC **మహాలక్ష్మి** 70 ఎంఎం - కొత్తపేట్ | **శాంతి** 70 ఎంఎం - నారాయణగూడ | SVC **మహాలక్ష్మి** 35 ఎంఎం - కొత్తపేట్

SVC **సంగీత** - ఆర్.సి.పురం | SVC **ఈశ్వర్** - అత్తాపూర్

- PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
- INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
- INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
- PVR పివిఆర్ - బంజారాహిల్స్
- PVR పివిఆర్ ఇన్ఆర్బిట్మాల్-మాదాపూర్
- PVR పివిఆర్ - పంజాగుట్ట
- PVR పివిఆర్ Forum Mall - కూకట్పల్లి
- Cinépolis సినీపోలిస్-కూకట్పల్లి
- Cinépolis సినీపోలిస్-మల్కాజ్గిరి
- Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్పేట్
- BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్పేట్
- సినీప్లానెట్ - కొంపల్లి
- మీరజ్ శాలిని శివాని - దిల్సుఖ్నగర్
- ASIAN జిపిఆర్-కూకట్పల్లి
- ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
- ASIAN రాధిక - కాప్రా
- ASIAN M CUBE - అత్తాపూర్
- ASIAN శివగంగ - దిల్సుఖ్నగర్
- లక్ష్మీకళ - మూసాపేట్
- ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
- విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
- తాల్లూరి - ఇసిఐఎల్క్రాస్రోడ్స్
- Cinetown సినీటౌన్ - మియాపూర్
- TIVOLI టివోలి - సికింద్రాబాద్

- తారకరామ - కాచిగూడ
- పద్మావతి - కాచిగూడ
- రామకృష్ణ - అబిడ్స్
- మంజు - సికింద్రాబాద్
- భ్రమరాంబ - కూకట్పల్లి
- మల్లిఖార్జున - కూకట్పల్లి
- శివపార్వతి - కూకట్పల్లి
- అర్జున్ - కూకట్పల్లి
- రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్సుఖ్నగర్
- వెంకటాద్రి - దిల్సుఖ్నగర్
- కోణార్క్ - దిల్సుఖ్నగర్
- శ్రీరాములు 70 - మూసాపేట్
- రాఘవేంద్ర 70 - మల్కాజ్గిరి
- రాఘవేంద్ర 35 - మల్కాజ్గిరి
- రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్గిరి
- శ్రీసాయిరాం - మల్కాజ్గిరి
- శారద - కాప్రా
- SVR'S శివశక్తి - కాప్రా
- భుజంగ - జీడిమెట్ల
- రంగ - జీడిమెట్ల

- శ్రీసాయిరాజ - ముషీరాబాద్
- గోకుల్ - ఎర్రగడ్డ
- నాగేంద్ర - కర్మన్ఘాట్
- శ్రీలక్ష్మి - కర్మన్ఘాట్
- ఇంద్ర - కర్మన్ఘాట్
- జ్యోతి - ఆర్.సి.పురం
- శ్రీలత - ఆర్.సి.పురం
- శ్రీదేవి - ఆర్.సి.పురం
- శ్రీకృష్ణ - ఉప్పల్
- శ్రీనివాస - ఉప్పల్
- రాజ్యలక్ష్మి - ఉప్పల్
- లక్ష్మీకళామందిర్ - అల్వాల్
- నర్తకి - అల్వాల్
- సెన్సేషన్ సన్షైన్ - ఖైరతాబాద్
- సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
- శ్రీరమణ 35 - అంబర్పేట్
- శ్రీరమణ 70 - అంబర్పేట్
- సుష్మ - వనస్థలిపురం
- సంపూర్ణ - వనస్థలిపురం
- విష్ణు - వనస్థలిపురం

- రాజధాని డీలక్స్ - దిల్సుఖ్నగర్
- వైజయంతి - నాచారం
- సాయిరంగ - మియాపూర్
- అంబ - మెహదీపట్నం
- అలంకార్ (ప్రతాప్) - లంగర్హౌజ్
- విజేత - బోరబండ
- సత్యం - అమీర్పేట్
- BR హైటెక్ - మాదాపూర్
- సూపర్ - బాలాపూర్
- ఆరాధన - తార్నాక
- విమల్ - బాలానగర్
- కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్పల్లి
- యాకుత్ మహల్ - యాకుత్పుర
- విజయలక్ష్మి - మహేశ్వరం
- SV సినీస్క్వేర్ - పటాన్చెరు
- రుక్మిణి - పటాన్చెరు
- వెంకట్రామ - కాచిగూడ
- శ్రీరామ - బహదూర్పుర

- గెలాక్సీ - టోలిచౌకి
- యాదగిరి - సంతోష్నగర్
- ప్రియా - మల్లేపల్లి
- శ్రీదేవి - చిలకలగూడ
- శ్రీప్రేమ - తుక్కుగూడ
- కృష్ణ సినిమా - నాగారం
- స్వప్న 70 - కాటేదాన్
- స్వప్న 35 - కాటేదాన్
- సంతోష్ - ఇబ్రహీంపట్నం
- జగదాంబ - ఘట్కేసర్
- జ్యోతి - ఐడిఎ బొల్లారం
- కృష్ణ సినిమా - అలియాబాద్
- సెలక్ట్ - మచ్చబొల్లారం
- వెంకటసాయి - కీసర
- లక్ష్మి - శంషాబాద్
- గణేష్ - శంషాబాద్
- వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి


విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

చిగురుమామిడి: విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని ఎంపీపీ తాడూరి కిష్టయ్య, జడ్పీటీసీ వీరమల్ల శేఖర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అక్షర ఫౌండేషన్ ప్రతి ఏటా పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్, ఎంఈఓ విజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, సీఆర్పీ ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గన్నేరువరం రూరల్: మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన శ్రీమణి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ చిలువేరు తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావు శుక్రవారం అతని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుపతి కుటుంబానికి ట్రస్మా తరుపున ఆర్థిక సాయం అందిస్తామనీ, ఇద్దరి కూతుర్లకు ఉచితంగా ఉన్నత చదువులు చెప్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మండల ప్రైవేట్ పాఠశాలల సంఘం వారు రూ.5వేలు నగదు అందజేశారు. చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రస్మా నాయకులు రామకృష్ణ, సురేందర్, రత్నాకరాచారి, బూట్ల శ్రీనివాస్, బూర వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు గుడాల శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు రేపు

గంగాధర: సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలోని విన్నర్స్ ఎడ్జ్ పాఠశాలలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని కిరాణ వర్తక సంఘం నాయకులు తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గన్నేరువరం రూరల్: మండలంలోని పారువెల్ల గ్రామంలో మ్యాక్స్ క్యూర్ దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి ప్రారంభించారు. వైద్యులు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా దవాఖాన ఇన్‌చార్జి గుర్రం కిరణ్ మాట్లాడుతూ, ఈసీజీలో తేడాలు ఉన్నవారికి దవాఖానలో తక్కువ ఖర్చుతో పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్వాల కోటి, వార్డు సభ్యులు ఉల్లయ్య, దేవ య్య, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
ASIAN రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మీ కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

శివపార్వతి - కూకట్‌పల్లి

వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక- కాప్రా
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
ASIAN M CUBE - అత్తాపూర్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
T తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్

ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
Cinetown MIYAPUR సినీటౌన్ - మియాపూర్
శ్రీకృష్ణ 70MM A/C- ఉప్పల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

'మిషన్-4'కు సిద్ధం!

- ఉమ్మడి జిల్లా లక్ష్యం 643 చెరువులు
- ఇప్పటికే 301కి పరిపాలనా అనుమతులు
- ₹76.55కోట్లు మంజూరు
- ఫిబ్రవరిలోనే పనులు షురూ
- మంత్రి హరీశ్‌రావు ఆదేశాలతో ముందుకు

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మొదటి విడతలో 642, రెండో విడతలో 861, మూడో విడతలో 666 చెరువులకు అనుమతులు సాధించిన అధికారులు నాలుగో విడతలోనూ పెద్ద మొత్తంలో చెరువుల పునరుద్ధరణకు పూనుకున్నారు. ఈ విడతలో కరీంనగర్‌లో 218, పెద్దపల్లిలో 176, జగిత్యాలలో 154, సిరిసిల్లలో 58 చెరువులను పునరుద్ధరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ఇప్పటి వరకు కరీంనగర్‌లో 20, పెద్దపల్లిలో 150, జగిత్యాలలో 88, సిరిసిల్లలో 43 చెరువులకు ప్రభుత్వం నుంచి పరిపాలనా అనుమతులు లభించాయి. ఈ చెరువుల పునరుద్ధరణకు ఇప్పటికే రూ.76.55 కోట్లు మంజూరు చేశారు. ఈ నెలలో మరిన్ని చెరువులకు పరిపాలనా అనుమతులు లభించే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15 వరకు పరిపాలనా అనుమతులు లభించే పనులను ఫిబ్రవరిలో ప్రారంభించాలని ఈ నెల 4న హైదరాబాద్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి టీ హరీశ్‌రావు జిల్లా అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించిన వాటికి రీ ఎస్టిమెంట్లు సిద్ధం చేస్తున్నారు.

శరవేగంగా అనుమతులు..

నాలుగో విడత మిషన్ కాకతీయ పనులకు ప్రభుత్వం శరవేగంగా అనుమతులు ఇస్తోంది. నీటి పారుదల శాఖ అధికారులు సకాలంలో అంచనాలు రూపొందించి ఇవ్వడంతో గతేడాది నవంబర్ నెలాఖరు నుంచే చకచకా అనుమతులు లభిస్తున్నాయి. నవంబర్‌లో రూ. 11.60 లక్షలతో ఒక్క పని మంజూరు చేశారు. డిసెంబర్ 30న జీఓల ద్వారా రూ. 30 కోట్లా 33 లక్షల 18 వేలతో 112 చెరువులకు పరిపాలనా అనుమతులు లభించాయి. ఇక ఈ నెల 4న విడుదల చేసిన 6 జీఓల ద్వారా రూ.46 కోట్లా 11 లక్షల 6 వేలతో 188 చెరువులకు పరిపాలనా అనుమతులు లభించాయి. కరీంనగర్ జిల్లాకు రూ. 3.65 కోట్లతో 20, పెద్దపల్లిలో రూ. 44.92 కోట్లతో 150, జగిత్యాలకు 16,73 కోట్లతో 88, సిరిసిల్లకు రూ. 11.24 కోట్లతో 43 పనులకు అనుమతులు వచ్చాయి. వీటిలో కరీంనగర్ ఎస్‌ఈ పరిధిలో 19 పనులు ఉండగా ఆయా డివిజన్ల ఈఈల పరిధిలో మరో 282 చెరువుల పనులు ఉన్నాయి. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాకు 150 పనులు అత్యధికంగా మంజూరవగా, కరీంనగర్ జిల్లాకు 20 పనులు మాత్రమే మంజూరయ్యాయి. ప్రతిపాదించిన పనుల్లో ఈ నెల 15 వరకు ఒకట్రెండు జీఓల ద్వారా మరిన్ని పనులకు అనుమతులు లభించే అవకాశాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

మూడు విడతల్లోనూ ప్రగతి..

చెరువుల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 2014-15లోనే శ్రీకారం చుట్టింది. ఆ ఏడాది మొదటి విడతలో రూ.233.49 కోట్లతో చేపట్టిన 642 పనుల్లో 630 పనులు పూర్తయ్యాయి. మిగతా చెరువుల పనులు 98 శాతం పూర్తయ్యాయి. వీటికి మత్తళ్లు, తూముల నిర్మాణం జరుగుతున్నాయనీ, ఈ నెలలో పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు. ఇక 2015-16లో రెండో విడతలో రూ.372.47 కోట్లతో చేపట్టిన 861 పనుల్లో ఇప్పటి వరకు 591 పనులు పూర్తి చేశారు. మిగతా పనులు వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయని వచ్చే మార్చిలో ఈ పనులు పూర్తి చేస్తామని అధికారులు అంటున్నారు. మూడో విడతలో రూ.189.34 కోట్లతో చేపట్టిన 666 పనుల్లో 103 పనులు పూర్తయ్యాయనీ, మిగతా పనుల్లో 50 శాతం వచ్చే మార్చిలోగా పూర్తి చేస్తామని చెబుతున్నారు. రూ.123.25 కోట్లతో మంజూరైన 15 మినీ ట్యాంకు బండ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 4న హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి జిల్లాకు మంజూరైన ట్రిపుల్-ఆర్ పనుల ను వచ్చే సెప్టెంబర్ వరకు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లేదంటే చర్యలకు బాధ్యులవుతారని చెప్పారు. నాలుగో విడత పనుల్లో కూడా ఎక్కడా పొరపాటు జరగకుండా టెండర్లు పిలవాలని అధికారులకు సూచనలిచ్చారు. ఎమైనా ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిధంగా సాధ్యమైనంత తొందరలో పనులు ప్రారంభించి వానాకాలం సీజన్‌లోగా పూర్తి చేసి నీటిని నిలువ చేసేందుకు చర్యలు చేపట్టాలని ఉపదేశించారు. పనులను ఎప్పటికప్పుడూ సమీక్షిస్తానని చెప్పారు.

జిల్లా..	మొత్తం చెరువులు	నాలుగో విడత లక్ష్యం	మంజూరైన పనులు	నిధులు రూ. కోట్లలో
కరీంనగర్	1,490	272	20	3.65
పెద్దపల్లి	1,185	147	150	44.92
జగిత్యాల	1,226	161	88	16.73
సిరిసిల్ల	625	63	43	11.24



సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మినీ ట్యాంక్ బండ్‌కు రేలింగ్ నిర్మిస్తున్న దృశ్యం..

సకాలంలో పనులు చేపడతాం..



భారీ నీటి పారుదల శాఖ మంత్రి టీ హరీశ్‌రావు ఆదేశాల మేరకు నాలుగో విడత పనులు సకాలంలో చేపట్టే ప్రయత్నాలు చేస్తున్నాం. ఇప్పటికే ఉమ్మడి జిల్లా పరిధిలో 301 పనులకు పరిపాలనా అనుమతులు లభించాయి. త్వరలో మరిన్ని అనుమతులు లభిస్తాయి. ఈ నెల 15 నుంచి టెండర్లు పిలవాలని మంత్రి హరీశ్‌రావు ఆదేశించారు. ఈ మేరకు సిద్ధమవుతున్నాం. ఈ నెలాఖరులోగానీ, వచ్చే నెలలో గానీ పనులు చేపడతాం. మూడు విడతల్లో చేపట్టిన పనులు కూడా వేగంగా నడుస్తున్నాయి. మొదటి విడతలో మిగిలిన కొన్ని పనులు ఈ నెలలోనే పూర్తి చేస్తాం. రెండో విడత పనులు మార్చిలోగా పూర్తవుతాయి. మూడో విడత పెండింగ్‌లో ఉన్నవాటిలో మార్చిలోగా 50 శాతం పనులు పూర్తి చేస్తాం.

- పీఏ వెంకటకృష్ణ, ఎస్‌ఈ కరీంనగర్

సీసీ కెమెరాలతో భద్రత

- దాతలు ముందుకురావాలి
- రూరల్ ఏసీపీ ఉషారాణి



మాట్లాడుతున్న ఏసీపీ ఉషారాణి

కరీంనగర్ రూరల్: శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు దోహదపడుతాయని కరీంనగర్ రూరల్ ఏసీపీ ఉషారాణి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ మండలంలోని దుర్శేడ్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంత వాతారణం కలిగేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని, పసిబాలుడి అపహరణ కేసును కెమెరాల సాయంతోనే చేధించామని గుర్తు చేశారు. గ్రామంలో ప్రస్తుతం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిపోవని, మరో 10 ఏర్పాటుకు అందరు కృషి చేయాలని సూచించారు. దాతలు ముందుకు రావాలని కోరారు. చేగుర్తిలో జరిగిన చోరి కేసులో దుర్శేడ్ గ్రామంలోని సీసీ కెమెరా సహాయంతో 24 గంటలలో దొంగలను పట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వచ్చిన నూతన మహిళలకు రక్షణ చట్టాలను వివరించారు. చల్మెడ ఆనందరావు వైద్యశాల చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహరావు మాట్లాడుతూ గ్రామాల్లో నేర ప్రవృత్తి తగ్గించేందుకు, సీసీ కెమెరాలు చాల ఉపయోగపడుతాయని తెలిపారు. దోపిడీ జరగడం కంటే, ముందే మనం జాగ్రతలు తీసుకోవడం, రోడ్డు ప్రమాదాల నివారణకు సీసీ కెమెరాలు ఎంత గానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమం లో సీఐ శశిధర్‌రెడ్డి, సర్పంచ్ తోట లక్ష్మి ఉన్నారు.

శబరిమలకు తరలిన స్వాములు

చొప్పదండి,నమస్తేతెలంగాణ: శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు చొప్పదండి నుంచి స్వాములు శుక్రవారం పయనమయ్యారు. ఆలయంలో శ్రావణ్ గురుస్వామి ఆధ్వర్యంలో 10 మంది స్వాములు ఇరుముడి పూజలు చేసి, ఇరుముడిని నెత్తిన పెట్టుకొని వెళ్లారు.



ఇరుముడి ఎత్తుకుంటున్న స్వాములు

ఆర్టీసీ కార్మికుల నిరసన



1వ డిపో ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

రాంపూర్: కేంద్ర ప్రభుత్వం ఎంవీ యాక్టు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జాతీయ రవాణా రంగ కోఆర్డినేషన్ కమిటీ టీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ ఆవరణలో వన్, 2 డిపోల ముందు భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రం ఈ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 1, 2వ డిపోల యూనియన్ సభ్యులు శేఖర్, మోహన్, ఎంఆర్ రెడ్డి, రజాక్, ఎస్ఎం చారి, సెక్రటరీ జగన్, కెఆర్ రెడ్డి, కాళిదాసు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలు బంకు తనిఖీ



కొలతలను పరిశీలిస్తున్న ప్రావీణ్య

గన్నేరువరం రూరల్: మండలంలోని గునుకుల కొండాపూర్ లో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును శుక్రవారం శిక్షణ కలెక్టర్ ప్రావీణ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పె ట్రో ల్, డీజిల్ అమ్మకాల పాయింట్ల తేడాను, స్వచ్ఛతను పరిశీలిం చారు. వినియోగదారులను మోసం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తూనికలు,కొలతల శాఖ అధికారి రత్నప్రభ, తహసీల్దార్ జయంత్, బంకు సేల్స్ ఆఫీసర్ మురుగన్, స ర్పంచులు చాడ కృష్ణమోహన్‌రెడ్డి, సుధగోని మల్లేశం గౌడ్, ముల్కల రాజు చాడ బాపిరెడ్డి, గుర్రం అజయ్ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

- నేరాల నియంత్రణకు కృషి
- సమస్యలుంటే నేరుగా సంప్రదించాలి
- 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో సీఐ బిల్లా కోటేశ్వర్

మానకొండూర్: శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానని సీఐ బిల్లా కోటేశ్వర్ స్పష్టం చేశారు. సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణ, ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలుంటే మధ్యవర్తులను ఆశ్రయించవద్దనీ, నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తాగి వాహనం నడిపితే కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. సీఐని శుక్రవారం 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూ చేయగా పలు వివరాలు వెల్లడించారు. ఆయన మాటల్లోనే ...

ఇసుక అక్రమ రవాణా, గుడుంబా నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు.?

సీఐ: సర్కిల్ పరిధిలో ఇసుక అక్రమంగా తరలిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేస్తాం. బ్లూకోల్ట్స్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఇసుక డంపులను గుర్తించి రెవెన్యూ అధికారుల సహకారంతో సీజ్ చేస్తాం. గుడుంబా స్థావరాలు పూర్తిగా తగ్గాయి. ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. బెల్ట్ దుకాణాలపై ఎక్సైజ్ అధికారులతో కలిసి దాడులు చేసి నియంత్రిస్తాం.

డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నారా.?

గ్రామాల్లో ప్రధాన రహదారులపై సిబ్బందితో కలిసి నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నాం. తాగి వాహనం నడిపిన వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తున్నాం. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధిస్తున్నాం. తల్లిదండ్రులు పిల్లల (మైనర్లు)కు వాహనాలు ఇవ్వవద్దు.

'నేను సైతం'కు స్పందన ఎలా ఉంది.?

సీపీ కమలాసన్‌రెడ్డి ప్రారంభించిన 'నేను సైతం' కార్యక్రమానికి మండలంలో విశేష స్పందన వస్తున్నది. పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, వాణిజ్య, వ్యాపార వర్గాలు, గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాం. మిగతా గ్రామాల్లో దాతలు ముందుకు వస్తే ఏర్పాటు చేస్తాం. నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఎవరైనా అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. పాత ఇనుప సామగ్రి కొనుగోలు చేస్తామని, బంగారు ఆభరణాలకు మెరుగు పెడుతామని వచ్చే వారితో అప్రమత్తంగా ఉండాలి. ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులంతా ఊరికి వెళ్తే పక్కింటి వారికి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. నగదు, బంగారం లాంటి విలువైన వస్తువులను బ్యాంకుల్లో భద్రపరుచుకోవాలి.



మాట్లాడుతున్న సీఐ బిల్లా కోటేశ్వర్

ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలో బారికేడ్లు ఏర్పాటు చేశాం. దీంతో వాహనాల వేగం తగ్గడంతో పాటు కొంతవరకు ప్రమాదాలను నివారించవచ్చు. ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులు ఏర్పాటు చేశాం. వాహనదారులు వాటిని గమనిస్తూ వెళ్లాలి.

ప్రజలకు మీరు ఇచ్చే సలహాలు.?

గ్రామాల్లో నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. గ్రామ రక్షక దళాలుగా ఏర్పడి రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించడంతో పాటు నేరాలు, రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి.

ఎస్ఐకి శుభాకాంక్షలు



ఎస్ఐకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎల్ఎండీ ఎస్ఐ వెంకటేశ్వర్లును శుక్రవారం తెలంగాణ గౌడ యువజన సంఘం జిల్లా నాయకులు, టీఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తెలంగాణ గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నం అనిల్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి రాజ్‌కుమార్‌గౌడ్, నాయకులు నార్ల అశోక్, బూడిద కిషోర్, రేపాక శ్రీనివాస్, బీనపల్లి కుమార్ తదితరులున్నారు.

పరామర్శ

మానకొండూర్ రూరల్: మండలంలోని ఖాదరగూడెంకు చెందిన సీత శివకుమార్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం టీడీపీ ధర్మపురి నియోజకవర్గ ఇన్‌చార్జి జాడి బాల్‌రెడ్డి పరామర్శించి 25 కిలోల బియ్యం అందజేశారు. బీరెడ్డి కరుణాకర్ రెడ్డి, కెమెర సంపత్, కాచు మహేందర్ ఉన్నారు.

'చర్యలు తీసుకోవాలి'

మానకొండూర్: మహారాష్ట్రలోని భీమా కోరెగావ్ యుద్ధం ద్విశత వార్షికోత్సవాల సందర్భంగా దళిత బహుజనులపై దాడి చేసిన వారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సంఘం మానకొండూర్ శాఖ నాయకులు డిమాండ్ చేశారు. కోరెగావ్, పూణెలో దళితులపై జరిగిన దాడులకు నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలోని కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై నాయకులు ఆందోళన చేపట్టారు. సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు రొడ్డ అంజయ్య, కొండ్ర సుధాకర్, ఉండింటి రవీందర్, శ్యాంసన్, పానేటి దుర్గయ్య, రాజు, కొండ్ర హన్మంతు, తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం



బర్రెకు టీకా వేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్

శంకరపట్నం: అంబాల్‌పూర్‌లో 'నాగార్జున' డెయిరీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. వెటర్నరీ అసిస్టెంట్ వేముల సంపత్ 150 పశువులకు పరీక్షలు చేసి, మందులు అందజేశారు. సర్పంచ్ గాజుల లక్ష్మి, డెయిరీ హుజూరాబాద్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ సుధాకర్, రూట్ సూపర్‌వైజర్ బొడిగె నరేశ్, భీమా కంపెనీ ఏజెంట్ సురేశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గన్నేరువరం రూరల్: ఎస్‌బీఐలో వివిధ కార్పొరేషన్ల ద్వారా అప్పు తీసుకొని చెల్లించని బకాయిదారులు రుణ పరిష్కారం(రుణ సమాధాన్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ గునుకులకొండాపూర్ శాఖ మేనేజర్ ఎం.వీ శివరామ్, ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈపథకం కింద కొంత వడ్డీ మినహాయిస్తున్నట్లు పేర్కొన్నారు.

'వాగేశ్వరీ'లో వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: రామకృష్ణకాలనీలోని 'వాగేశ్వరీ' ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బీటెక్, సీఎస్ఈ తృతీయ సంవత్సరం విద్యార్థులకు అడ్వాన్స్ జావా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను హైదరాబాద్‌లోని కోయిజెన్ ఇనిస్టిట్యూట్ సీనియర్ ట్రైనర్ రమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి, డీన్ ఆఫ్ అకాడమీ డి అంజిరెడ్డి మాట్లాడుతూ సీఎస్ఈ విద్యార్థులు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు వర్క్‌షాప్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు పరిశోధన కేంద్రాల్లో ఎక్కువ సమయం కేటాయిస్తే భవిష్యత్‌లో మంచి ఇంజినీర్లుగా రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వోపా కార్యవర్గ సభ్యులు

విశ్వబ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : విశ్వ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలని విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వేములవాడ ద్రోణాచారి పిలుపు నిచ్చారు. మండలంలోని ఎల్ఎండీ కాలనీలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం వోపా నియోజకవర్గ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా వోపా ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట విష్ణువర్ధన్, సంయుక్త కార్యదర్శి దుంపెటపల్లి లక్ష్మీనారాయణ, కోశాధికారి కట్ట వీరబ్రహ్మం, కాళేశ్వరం ప్రాజెక్టు డిప్యూటీ సీఈ, వోపా సలహాదారు గజ్జల హరిహరచారి, జడ్పీ సభ్యురాలు ఉల్లెంగుల పద్మ, విశ్వ బ్రాహ్మణ సంఘం ఎల్ఎండీ శాఖ నాయకులు కనపర్తి రమేశ్, దుర్శేటి నర్సింహాచారి, కనపర్తి ప్రకాశ్, దుర్శేటి శంకరయ్య, శ్రీనివాసాచారి, ఎర్రోజు లక్ష్మణ్, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం

విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) నియోజకవర్గ నూతన కార్యవర్గంతో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వేములవాడ ద్రోణాచారి ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా మ్యాడారం రాజేశం, ఉపాధ్యక్షులుగా చిలుముల బాలనాగచారి, వంగాల చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా సుగుర్తి జగదీశ్వరాచారి, జాయింట్ సెక్రటరీగా దుర్శేటి ఆంజనేయచారి, సాంస్కృతిక కార్యదర్శిగా రావుల సత్యనారాయణ, కోశాధికారిగా చిలుముల వెంకటేశ్వర్లు, ముఖ్య సలహాదారుగా గజ్జెల హరిహరచారి, న్యాయ సలహాదారుగా బానాల శ్యాంసుందర్, ఈసీ సభ్యులుగా పెద్దపేట రాజు, చిట్టిమల్ల నరేంద్రచారి, వంగాల ప్రభాకర్, అనంతోజు అనిల్‌కుమార్, కొండపర్తి మురళి, మడుపు వేణుమాధవ్, నందగిరి వెంకటేశం ప్రమాణ స్వీకారం చేశారు.

విద్యార్థులకు శిక్షణ



బహుమతి అందజేస్తున్న మ్యాక్స్ గేట్ అకాడమీ వ్యవస్థాపకుడు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: మండల కేంద్రంలోని 'జ్యోతిష్మతి' ఇంజినీరింగ్ కళాశాలలో తృతీయ, నాలుగో సంవత్సరం విద్యార్థులకు 'స్టార్టప్ ఎకో సిస్టం-స్ట్రాటజీస్ టు డెవలప్' అనే అంశంపై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. పసిఫిక్ ఆసియా డివైన్ వర్ల్డ్ యూనివర్సిటీ హెడ్ ఆఫ్ బిజినెస్ స్టడీస్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ వెంకట్రావుదేవరాజు హాజరై విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. సుమారు 10-15 మంది విద్యార్థులను గ్రూపులుగా ఏర్పాటు చేసి, విభిన్న రంగంలోని 20 స్టార్టప్‌లను అనలైజ్ చేస్తూ వివరించారు. కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమల్లో ఉద్యోగాలు సాధించే స్థాయి నుంచి పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. మంచి స్టార్టప్ ఆలోచనలు ఇచ్చిన నాలుగు గ్రూపులకు రూ. 2 వేల చొప్పున నగదు బహుమతులను మ్యాక్స్ గేట్ అకాడమీ వ్యవస్థాపకుడు మహేశ్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె వెంకట్రావ్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ లక్ష్మీనారాయణరావు, ప్లేస్‌మెంట్ అధికారి విశ్వప్రకాశ్‌బాబు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

తిమ్మాపూర్ రూరల్: మండలంలోని పర్లపల్లి, మొగిలిపాలెం గ్రామాల్లో వరుకోలు సమ్మయ్య, జగన్‌మోహన్‌రెడ్డి సాగు చేసిన మొక్కజొన్న చేలను భారత మొక్కజొన్న పరిశోధన స్థానం లూధియానా శాస్త్రవేత్త డాక్టర్ కే.ఎస్.హుడా, రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ నర్సింహారెడ్డి, డాక్టర్ భాషా శుక్రవారం పరిశీలించారు. పంట రకం యొక్క యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ మంజుల, డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ శ్రావణి, ఏఈ మమత, ఏఈఓ అఫ్రిన్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్వనాథరావుకు ఘన నివాళి

చిగురుమామిడి: రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతారావు సోదరుడు డాక్టర్ విశ్వనాథరావు అనారోగ్యంతో ఇటీవల అమెరికాలో మృతిచెందగా ఆయన నివాసం కాజీపేటలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను చిగురుమామిడి తహసీల్దార్ గడ్డం సుధాకర్, ఎంపీడీఓ ఖాజా మొహినొద్దీన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రుబీనా తస్నీన్, టీఆర్ఎస్ జిల్లా నాయకుడు దేవులపల్లి భద్రయ్య శుక్రవారం కలిసి పరామర్శించారు. విశ్వనాథరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్‌గౌడ్, ఎంపీటీసీలు అందె సుజాత, ఆకుల మొగిలి, నాయకులు బద్దం నర్సింహారెడ్డి, కంది రాజశేఖర్‌రెడ్డి, ఎస్కే సిరాజ్, తాడ మాదవరెడ్డి, అదె పోచయ్య, అంజిరెడ్డి, ఉమేష్, సంపత్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులున్నారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, తహసీల్దార్, తదితరులు

శుద్ధజల కేంద్రం ప్రారంభం

గన్నేరువరం రూరల్: గుండ్లపల్లిలో రోటరీ క్లబ్ ఆఫ్ కంటోన్మెంట్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాన్ని శిక్షణ కలెక్టర్ ప్రావీణ్య శుక్రవారం ప్రారంభించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, డీకే ఆనంద్, సర్పంచ్ కృష్ణమోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, యూత్ సభ్యులు ముల్కల రాజు, చాడ బాపిరెడ్డి, గుర్రం అజయ్, పంబాల అనిల్, వంగల శేఖర్‌రెడ్డి, చాడ సంతోష్ తదితరులున్నారు.



శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు, శిక్షణ కలెక్టర్ ప్రావీణ్య

సాంకేతిక నైపుణ్యంతోనే ఉజ్వల భవిత

- శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ లక్ష్మారెడ్డి
- ఆకట్టుకున్న 'స్వాగత్-2018'



మాట్లాడుతున్న చైర్మన్ లక్ష్మారెడ్డి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

తిమ్మాపూర్ రూరల్: విద్యార్థులు పాఠ్యాంశాలపై పట్టుసాధించడంతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకుంటేనే ఉజ్వల భవిత ఉంటుందని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య కళాశాలలో కంప్యూటర్ సైన్స్ విభాగం ఏర్పాటు చేసిన 'స్వాగత్-2018' కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడారు. చదువుకునే వయస్సులోనే అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. విజ్ఞాన వివేకాలతోపాటు జీవన శైలిలో మార్పు ద్వారా ఉన్నత స్థితికి చేరే అవకాశం ఉంటుందన్నారు. క్రమశిక్షణాయుత మార్గాన్ని నమ్మినవారికి కూడా ఫలితాలు అద్భుతంగా ఉంటాయని కళాశాల డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, కర్ర నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఘంటా వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి శ్రీనివాస్, అధ్యాపకులు పంకజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతిరావు కమిటీ నివేదిక సబబే

- ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావు



మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మానకొండూర్ రూరల్: ప్రైవేటు పాఠశాలల ఫీజులు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తూ ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ ఇచ్చిన నివేదిక సబబుగానే ఉందని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. మానకొండూర్ మండలం వివేకానంద ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 శాతం ఫీజులు పెంచుకునే వెసులుబాటు కల్పిస్తూ కమిటీ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికపై కొందరు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఎన్నో ఇబ్బందులు పడి విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై అధిక ఫీజుల పేరిట దుష్ప్రచారం చేయడం తగదన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రైవేటు పాఠశాలల్లో రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకే ఫీజులు ఉన్నాయనీ, 10 శాతం ఫీజు పెంపువల్ల కలిగే ప్రయోజనం కొంతేనన్నారు. ప్రభుత్వం నివేదికను ఆమోదించి ప్రైవేటు పాఠశాలల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా ట్రస్మా అధ్యక్షుడు కోరెం సంజీవరెడ్డి, హుజూరాబాద్ అధ్యక్షుడు ఏనుగు మహిపాల్‌రెడ్డి, మండల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు ఆడెపు రవీందర్, రంగు శ్రీనివాస్, వెంకటరామ్‌రెడ్డి, వేముల హుస్సేన్, కలకుంట్ల వేణు, నందగిరి రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

3ఆర్ఎస్ ప్రగతిపై రాష్ట్ర బృందం పరిశీలన

చొప్పదండి, నమస్తే తెలంగాణ: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 3ఆర్ఎస్ ప్రగతిపై రాష్ట్ర మానిటరింగ్ బృందం సభ్యులు పరిశీలించారు. గత 60 రోజులుగా 3ఆర్ఎస్ ప్రగతి, సీసీఈ అమలుపై ఉపాధ్యాయుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. 3ఆర్ఎస్‌పై థర్డ్ పార్టీతో నిర్వహించిన పరీక్షా విధానాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు లక్ష్మారెడ్డి, మహేందర్‌రావు, ఎంఈవో రాజస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల అభిప్రాయాలను తెలుసుకుంటున్న బృందం సభ్యులు

నేడు కళాభారతిలో జిల్లా స్థాయి సాంస్కృతిక ఉత్సవాలు

హౌసింగ్‌బోర్డుకాలనీ: నెహ్రూ యువ కేంద్రం, శ్రీలక్ష్మీనారాయణ యువ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5 గంటలకు జిల్లా స్థాయి సాంస్కృతిక ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఎన్‌వైకే బాధ్యులు బీ రవీందర్, సేవా సమితి అధ్యక్షుడు కాశిపాక రాజేశ్ తెలిపారు. కళలపై యువతలో ఆసక్తిని పెంపొందించడం, సంస్కృతీ సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో 15 నుంచి 29 ఏళ్లలోపు వారు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు మధ్యాహ్నం 2 గంటల్లోగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

నేటి నుంచి జ్యోతిష్మతిలో రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: మండలంలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం విద్యార్థులకు శనివారం నుంచి ప్రముఖ బహుళజాతి సంస్థలు రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహించనున్నాయని కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు, కళాశాల డైరెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. ఈ నెల 6 నుంచి 10వరకు వరుసగా క్యాప్ జెమిని, వెస్పా, ఆక్సిస్‌గ్లోబల్ ఆటోమేషన్, మల్టీ ప్లేయర్ సొల్యూషన్స్ కంపెనీలు ఉద్యోగ నియామకాలు జరుపుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ డ్రైవ్స్‌లో రాత పరీక్ష, ఆన్‌లైన్ పరీక్ష, బృంద చర్చలు, మౌఖిక పరీక్షల్లో ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు ఇస్తారని తెలిపారు. ప్రతి విద్యార్థి బయోడేటా, ఫొటోలు, ఐడీ కార్డుతో హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ రావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి విశ్వ ప్రకాశ్ బాబు తెలిపారు.

రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 4న నిర్వహించిన రెండు జిల్లాల (కరీంనగర్, సిరిసిల్ల) సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారుల వివరాలను జిల్లా అథ్లెటిక్స్ సంఘ కార్యదర్శి నందెల్లి మహిపాల్ ప్రకటించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

14 ఏళ్ల బాలుర విభాగంలో ఏ తరుణ్, జీ సాయిమనోజ్, ఎస్ రంజిత్, కే విశ్వంత్, టీ శ్రీనాథ్, ఎం పవన్, బాలికల విభాగంలో ఎం కనక్, ఎన్ వర్ష, బీ త్రిష, జె రేణుక, డీ అర్షిత, ఎన్ సమీర ఎంపికయ్యారు. 12 ఏళ్ల బాలుర విభాగంలో బీ ఆదర్శ, టీ అంజికుమార్, కే భరద్వాజ, బాలికల విభాగంలో పీ సృజన, డీ నిఖిల, జీ హర్షిణి, ఎన్ సాయిసుమ, అండర్-10 బాలుర విభాగంలో ఎండీ అబ్దుల్ సమి, జుబేర్, ఆర్ శ్రీనివాస్, టీ సాయి కీర్తన్, బాలికల విభాగంలో పీ సాయి స్నిగ్ధ, ఎం మహాలక్ష్మి, పీ సాధన తదితరులు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 8, 9వ తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే 4వ సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 7న ఉదయం అంబేద్కర్ స్టేడియంలో జనన ధ్రువపత్రం, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో రిపోర్ట్ చేయాలని మహిపాల్ తెలిపారు.

ఇద్దరు విద్యార్థుల డిబార్

కలెక్టరేట్: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలో మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడుతుండగా ఇద్దరు విద్యార్థులను పట్టుకుని డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి రమేశ్ తెలిపారు. స్థానిక అక్షయ డిగ్రీ కళాశాల, జగిత్యాల రామక్రిష్ణ కళాశాలలో ఒక్కో విద్యార్థిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం: ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం కానీ, ఉద్యోగంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు. దైవ దర్శనం చేసుకోవటం కానీ, ఆధ్యాత్మిక క్షేత్రాల్ని సందర్శించటం కానీ చేస్తారు.

వృషభం : పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటి విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి. ప్రశాంత చిత్తంతో ఉంటేనే అన్ని పనులు చేయగలుగుతారు.

మిథునం : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా ట్రాన్స్ఫర్ కొరకు ఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

కర్కాటకం : మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయటానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. దూర ప్రయాణాల విషయంలో అనుకూలంగా ఉంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.

సింహం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవటానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

కన్య : బద్ధకానికి, అసూయకు చోటివ్వకండి. మీ ప్రవర్తన కారణంగా సమస్యలు వచ్చే అవకాశముంటుంది. మీరు తీసుకునే నిర్ణయాల విషయంలో కూడా జాగ్రత్త అవసరం. ఏమరుపాటుగా తీసుకునే నిర్ణయాల కారణంగా భవిష్యత్తులో ఇబ్బంది పడే అవకాశముంటుంది. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి.

తుల : మీరు ఈ రోజు ఆనందంగా గడుపుతారు. అనుకున్న పనులు నెరవేర్చుకోగలుగుతారు. అవకాశాలు అందివస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది, మానసికంగా ఉత్సాహంగా ఉంటారు. వినోద కార్యక్రమాల్లో మునిగితేలుతారు.

వృశ్చికం : మీరు ఏదైనా కొత్త పని ప్రారంభించాలనుకుంటే దానికి ఈ రోజు చాలా అనుకూలమైనది. మీరు ప్రారంభం చేసే పనుల్లో విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ప్రగతి సాధిస్తారు. ఆటంకాలు తొలగి పోతాయి. చెప్పుడు మాటలను పట్టించుకోకండి.

ధనుస్సు : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. కొత్త వ్యక్తుల కారాణంగా లేదా నూతన లావాదేవీల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. మీ శత్రువులమీద ఒక కన్నేసి ఉంచండి వారి కారణంగా ఆర్థికంగా నష్టపోయే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనువైన రోజు కాదు.

మకరం : ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. మూత్ర సంబంధ సమస్యలు కాని, చర్మ సంబంధ ఆరోగ్య సమస్యలతో కానీ బాధ పడే అవకాశముంది. ఆర్థికంగా ఖర్చులు పెరుగుతాయి. ఇతరులతో మాట్లాడేప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. ఎక్కువ ఆవేశానికి కాని, అసహనానికి కాని లోనవకండి. పనులు వాయిదా పడినా, పట్టుదల వీడకుండా ప్రయత్నం చేయటం మంచిది.

కుంభం : మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. కుటుంబంలో సమస్యలు తగ్గుతాయి. కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతారు. ఆనందంగా ఉంటారు. కొత్త పనులు చేపట్టడానికి అనుకూల సమయం. పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.

మీనం : ఆరోగ్యం బాగుంటుంది. వినోద కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వాహనసౌఖ్యం ఉంటుంది. చిరకాల మిత్రులు కలుస్తారు. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

మహిళా క్రికెటర్లకు మంచి భవిష్యత్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్

- డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్
- జీకే యూత్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు క్రికెట్ పోటీలు

కరీంనగర్‌స్పోర్ట్స్ : మహిళా క్రికెట్‌కు ప్రస్తుతం ఆదరణ లభిస్తున్నదనీ, క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్న విద్యార్థినులకు మంచి భవిష్యత్ ఉంటుందని డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ పేర్కొన్నారు. నగరంలోని సర్కస్‌గ్రౌండ్‌లో పది రోజులుగా కొనసాగుతున్న జీకే యూత్ నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీల్లో భాగంగా శుక్రవారం విద్యార్థినులకు పోటీలు నిర్వహించారు. డిప్యూటీ మేయర్ గుగ్గిళ రమేశ్ టాస్ వేసి, పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, మహిళా క్రికెట్‌లో క్రీడాకారిణులు విశేషంగా రాణిస్తున్నారనీ, ఇటీవల జరిగిన మహిళా ప్రపంచ కప్ పోటీల్లో సత్తా చాటారని గుర్తు చేశారు. విద్యార్థినులు చదువుతోపాటు క్రీడలపై దృష్టిసారించాలని సూచించారు. ఉదయం ఫిపా కాన్వెంట్ , గౌతమ్-11 జట్ల మధ్య పోటీ జరగ్గా గౌతమ్-11 జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో వైష్ణవి 72 పరుగులు సాధించి గెలుపులో కీలకపాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకుంది. మరో మ్యాచ్‌లో అల్ఫోర్స్, గౌతమ్-11 జట్ల మధ్య పోటీ జరగ్గా, ఇందులో అల్ఫోర్స్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో స్వాతి 28 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైంది. విజేతలకు ఏసీపీ ఉషారాణి బహుమతులను ప్రదానం చేశారు.



బ్యాటింగ్ చేస్తున్న క్రీడాకారిణి



మినీట్యాంక్‌బండ్ కట్టపై ఏర్పాటు చేసిన బెంచీలు, మొక్కలు

మినీ ట్యాంక్‌బండ్ రెడీ

- 12న మంత్రి ఈటల చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు

కరీంనగర్ రూరల్: కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్ చెరువు మినీ ట్యాంకు బండ్‌గా రూపుదిద్దుకున్నది. రూ. కోటి వెచ్చించి, చెరువును ఆహ్లాదం పంచేలా తీర్చిదిద్దారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి కట్టపైన బెంచీలు నిర్మించడంతోపాటు మన సంస్కృతీ సంప్రదాయలకనుగుణంగా మొక్కల కుండీలపై ఆకట్టుకునే చిత్రాలు వేశారు. కట్టపైన బతుకమ్మ విగ్రహంతోపాటు శివాజీ, రుద్రమదేవి, ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్, శివుడి విగ్రహాలనూ ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 12న మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రారంభించనున్నట్లు సర్పంచ్ ఆరె అనిల్‌గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకారం వల్లే మినీట్యాంక్‌బండ్ కల నెరుతున్నదని ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తుల బాలయ్య పేర్కొన్నారు.



చెరువు కట్టపై ఏర్పాటు చేసిన బతుకమ్మ విగ్రహాన్ని చూపిస్తున్న సర్పంచ్

ఎస్‌యూకు 12బీ హోదా కల్పించండి

- యూజీసీ చైర్మన్‌కు ఎంపీ వినోద్ వినతి

కలెక్టరేట్: శాతవాహన విశ్వవిద్యాలయానికి '12 బీ' హోదా కల్పించాలని శుక్రవారం ఢిల్లీలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చైర్మన్ ప్రొఫెసర్ ధర్మేంద్రపాల్‌సింగ్‌ను ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కలిసి విన్నవించారు. వర్సిటీని ఆర్థికంగా బలోపేతం చేయాలనీ, అధిక అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే, కరీంనగర్‌లో మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్సిటీ ఆఫ్ క్యాంపస్ ఏర్పాటు చేస్తే ఉర్దూ మాట్లాడే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ క్యాంపస్‌ను తెరిపించేందుకు సహకరించాలని కోరారు. ప్రభుత్వం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నదని వివరించారు. అనంతరం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ, రిజిస్ట్రార్ అర్చన ముద్గల్‌ను కలిసి వర్సిటీలోని ఫార్మసీ కోర్సులకు ప్రాముఖ్యత కల్పించాలని కోరారు. ఎంపీతోపాటు తెలంగాణ ఉన్నత విద్యాశాఖ రాష్ట్ర కౌన్సిల్ చైర్మన్ పాపిరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటరమణ, శాతవాహన వర్సిటీ రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి ఉన్నారు.



యూజీసీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న ఎంపీ వినోద్‌కుమార్